షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL 16448

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు    తెలుగు దినపత్రిక

సంపుటి : 1 సంచిక : 206 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శనివారం 08 జూన్ 2024 పేజీలు 8 : వెల 3/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 206 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE June 08, 2024 PAGES : 8 PRICE : 3/-

## శ్రీవారిని దర్శించుకున్న ఎన్నికల ప్రధానాధికారి

తిరుమల,జూన్7(షణ్ముఖవెలుగు): తిరుమల శ్రీవారిని కుటుంబ సమేతంగా రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి శుక్రవారం ఉదయం దర్శించుకున్నారు. వారికి ఆలయ అధికారులు స్వాగతం పలికి, తీర్థప్రసాదాలను అందజేశారు. ఆలయం బయట ముఖేష్ కుమార్ మీనా మీడియాతో మాట్లాడుతూ..ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల కౌంటింగ్ ప్రశాంతంగా ముగిసిందని తెలిపారు. ఎన్నికల పక్రియను ప్రొఫెషనల్ పద్ధతిలో నిర్వహించామన్నారు. కొత్తగా ఏర్పడ్డ ప్రభుత్వం బాధ్యతలు మిగతా 2లో..





# ఎన్‌డీఏ అంటేనే సుపరిపాలన

- భారత్ స్ఫూర్తిని నిలిపిన కూటమి ఇది
- ఇది విజయవంతమైన భాగస్వామ్యం
- పేదల సంక్షేమమే మనందరి కర్తవ్యం
- ఎన్‌డిఎ భేటీలో ప్రధాని మోడీ ఉద్ఘాటన
- మంత్రి పదవుల పేరుతో బురిడీ కొట్టిస్తారు
- ఎన్‌డిఎ సమావేశంలో మోడీ హెచ్చరిక

న్యూఢిల్లీ,జూన్7(షణ్ముఖవెలుగు): ఎన్డీయే అంటేనే సుపరిపాలన. మన కూటమి అసలైన భారత్ స్ఫూర్తిని చాటుతుంది. మనది అత్యంత విజయవంతమైన భాగస్వామ్యం' అని నరేంద్రమోదీ అన్నారు. ఎన్డీయే పార్లమెంటరీ పార్టీ సమావేశం ఢిల్లీలో శుక్రవారం జరిగింది. ఇందులో తమ లోక్‌సభా పక్ష నేతగా మోదీని ఎన్డీయే నేతలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మిత్రపక్షాలకు కృతజ్ఞతలు తెలిపారు. లోక్‌సభ ఎన్నికల్లో ఎన్డీయే ప్రదర్శనపై హర్షం వ్యక్తం చేశారు. గత 30 ఏళ్లలో ఈ కూటమి దేశాన్ని మూడుసార్లు ఐదేళ్లు పాలించింది. మరోసారి ఐదేళ్ల పాలనకు మిగతా 2లో..

## ఎన్‌డిఎ పక్షనేతగా మోడీ ఏకగ్రీవ ఎన్నిక

- రాజ్‌నాథ్ ప్రతిపాదనకు అమిత్ షా మద్దతు
- మద్దతు తెలిపిన ఎన్‌డిఎ నేతలు బాబు, నితీశ్ తదితరులు
- మోడీ విజినరీ నేత అంటూ చంద్రబాబు పొగడ్తలు
- దేశానికి సరైన సమయంలో దొరికి సరైన నేత అంటూ కితాబు

న్యూఢిల్లీ,జూన్7(షణ్ముఖవెలుగు): ఎన్డీయే పక్ష నేతగా నరేంద్ర మోడీ మూడోసారి ఎన్నికయ్యాడు.పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో ఏర్పాటు చేసిన ఎన్డీయే పార్లమెంటరీ పక్ష సమావేశంలో ఎన్డీయే కూటమి ఈ మేరకు మోడీని ఏకగ్రీవంగా ఎన్నుకుంది. ఎన్డీయే పక్ష నేతగా మోడీ పేరును రాజనాథ్ సింగ్ ప్రతిపాదించగా అమిత్ షా, గడ్కరీ, కుమారస్వామి, చంద్రబాబు,నితీశ్ కుమార్ తదితర ఎన్డీఎ నేతలు బలపరిచారు.

మిగతా 2లో..

## రాష్ట్రపతి ముర్ముతో మోడీ భేటీ

- ప్రభుత్వ ఏర్పాటుకు అనుమతించాలని వినతి
- ఎన్‌డిఎ నేతగా ఎన్నికైనట్లుగా పత్రం అందచేత
- ఆదివారం నాటి ప్రమాణానికి రాష్ట్రపతి ఆమోదం
- ముచ్చటగా మూడోసారి ప్రమాణానికి మోడీ సిద్ధం
- మంత్రివర్గ కూర్పుపై పార్టీ సీనియర్లతో మోడీ కసరత్తు
- కార్యక్రమానికి హాజరుకానున్న విదేశీ ప్రతినిధులు

న్యూఢిల్లీ,జూన్7(షణ్ముఖవెలుగు): ఎన్డీయే పార్లమెంటరీ పార్టీ నేతగా ఎన్నికైన నరేంద్ర మోదీ ఆదివారం సాయంత్రం ప్రధానిగా ప్రమాణం చేయనున్నారు. వరుసగా మూడోసారి ఆయన ప్రధాని బాధ్యతలు చేపట్టబోతున్నారు. ఎన్‌డిఎ భేటీ తరవాత శుక్రవారం సాయంత్రం రాష్ట్రపతి ద్రౌపది ముర్మును మోడీ కలిశారు. ప్రభుత్వ ఏర్పాటుకు అవకాశం కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా తనను లోక్ సభ పక్షనేతగా ఎన్డీయే మిత్రపక్షాలు ఎన్నుకున్న తీర్మానాన్ని రాష్ట్రపతికి అందజేశారు. మోదీ వెంట ఎన్డీయే భాగస్వామ్య పక్షాల నేతలు ఉన్నారు. తమ కూటమికి మద్దతు ఇస్తోన్న పార్టీల లేఖలు, కొత్తగా ఎంపికైన మొత్తం ఎంపీల జాబితాను రాష్ట్రపతికి మోదీ అందించారు. ఈ క్రమంలో కేంద్రంలో మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని మోదీని రాష్ట్రపతి ఆహ్వానించారు. మోదీకి రాష్ట్రపతి శుభాకాంక్షలు తెలిపారు. ఆయనకు ఓ జ్ఞాపికను బహూకరించారు. దేశానికి మరింత మిగతా 2లో..

## మోదీ నాయకత్వానికి జనసేన మద్దతు

- దేశానికి మోదీ ఒక స్ఫూర్తి అంటూ పవన్ కితాబు
- పవన్ తుఫాన్ అంటూ మోడీ ప్రశంసలు

న్యూఢిల్లీ,జూన్7(షణ్ముఖవెలుగు): దేశానికి మోదీ ఒక స్ఫూర్తి అని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. పార్లమెంటు సెంట్రల్ హాలులో జరిగిన ఎన్డీఏ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో పవన్ మాట్లాడుతూ.. మోదీ ఎంతోమందికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. మోదీ స్ఫూర్తితో ఏపీలో అద్భుత విజయం సాధించామన్నారు. మోదీ వెనుక తామంతా ఉన్నామని ప్రకటించారు. ఎన్డీఏ పక్ష నేతగా మోదీకి తమ పూర్తి మద్దతును పవన్ తెలిపారు.ప్రధాని మోదీ నాయకత్వానికి జనసేన పార్టీ మద్దతిస్తుందని పవన్‌కల్యాణ్ అన్నారు. విజనరీ నాయకుల బాటలో పయనించేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. 'జనసేన తరఫున మోదీకి హృదయపూర్వక శుభాకాంక్షలు. కశ్మీర్ నుంచి



## సిఎస్‌గా బాధ్యతలు చేపట్టిన నీరభ్ కుమార్

### పూనం మాలకొండయ్య తదితరుల బదిలీ

అమరావతి,జూన్7(షణ్ముఖవెలుగు): ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా సీనియర్ ఐఏఎస్ అధికారి నీరభ్ కుమార్ ప్రసాద్ నియమితులయ్యారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయి. 1987 బ్యాచ్‌కు చెందిన ఆయన.. ప్రస్తుతం రాష్ట్ర పర్యావరణ, అటవీ, శాస్త్ర సాంకేతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్నారు. ఇప్పటి వరకు సీఎస్‌గా ఉన్న కె.ఎస్.జవహర్‌రెడ్డి గురువారం సెలవుపై వెళ్లారు. ఈ నేపథ్యంలో నూతన సీఎస్ నియామకం జరిగింది. కొత్త సీఎస్ నియమాకం జరిగినందున జవహర్‌రెడ్డిని బదిలీ చేశారు. ఆ వెంటనే ఆయన బాధ్యతలు కూడా స్వీకరించారు. బుధవారం ఉదయం తెదేపా అధినేత చంద్రబాబును నీరభ్ కుమార్ మర్యాదపూర్వకంగా మిగతా 2లో..

## టీచర్లల బదిలీల్లో బొత్స చేతివాటం


- కోట్లు వసూలు చేశారన్న గండి బాబ్జి
- టీచర్ల బదిలీలపై నిరాధార ఆరోపణలు
- లంచాలు తీసుకున్నారని దుష్ప్రచారం
- ప్రకటన విడుదల చేసిన మాజీమంత్రి బొత్స

విశాఖపట్నం,జూన్7(షణ్ముఖవెలుగు):



మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ పలువురు ఉపాధ్యాయుల వద్ద కోట్ల రూపాయలు వసూల్ చేశారని తెలుగుదేశం నేత గండి బాబ్జి సంచలన ఆరోపణలు చేశారు. టీచర్లను వారు కోరుకున్న ప్రాంతాలకు ట్రాన్స్‌ఫర్ చేస్తామని మాయ మాటలు చెప్పి బొత్స వసూళ్లు చేశారని ఆరోపణలు వస్తున్నాయన్నారు. బొత్స ఒక్క డాన్ లాంటి వారని ఆరోపణలు చేశారు. వైసీపీ అధినేత జగన్ పక్కన ఉండి , మంత్రి పదవి తీసుకొని రాష్ట్రాన్ని నాశనం చేశారని మండిపడ్డారు. ప్రభుత్వంపై మిగతా 2లో..

# చంద్రబాబు ప్రమాణానికి చురుకుగా ఏర్పాట్లు



- 12న మంగళగిరిలోనే ప్రమాణ కార్యక్రమం
- మోడీ సహా పలువురు ప్రముఖుల రాక
- మంత్రివర్గ కూర్పుపై త్వరలోనే బాబు చర్చలు
- స్పీకర్ పదవి కోసం పలువురు నేతల పోటీ

అమరావతి,జూన్7(షణ్ముఖవెలుగు): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ నెల 12వ తేదీన కొలువుదీరనుంది. ఇందుకోసం మంగళగిరిలో ఏర్పాట్లు చురుకుగా సాగుతున్నాయి. వర్షం పడే ఛాన్స్ ఉండడంతో అందుకు తగ్గట్లుగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ప్రధాని మోడీ సహా పలువురు ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరు కానున్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తారు. ఆ రోజే కొందరు మంత్రులుగా ప్రమాణం చేసే అవకాశం ఉంది. అయితే ఎవరెవరు మంత్రులన్నది బాబు ఢిల్లీ నుంచి వచ్చిన తరవాత నిర్ణయించనున్నారు. ఇందులో ప్రధానంగా లోకేశ్, యనమల రామకృష్ణుడు, అచ్చన్నాయుడు, నారాయణ, తదితరుల పేర్లు వినిపిస్తున్నాయి. బిజెపి, జనసేనల నుంచి ఎవరన్నది కూటమి నేతల చర్చల్లో తేలనుంది. ఇదిలావుంటే స్పీకర్ పదవి కూడా కీలకమే కావడంతో పలువురు దీనికోసం పట్టుబట్టే అవకాశం ఉంది. స్పీకర్ పదవిపై మాత్రం సస్పెన్స్ వీడటం లేదు. స్పీకర్ పోస్ట్ కోసం ముగ్గురు, నలుగురు మిగతా 2లో..

## వైసిపి కవ్వింపు చర్యలపై బాబు ఆరా

### అప్రమత్తంగా ఉండాలని పార్టీ శ్రేణులకు హితవు

అమరావతి,జూన్7(షణ్ముఖవెలుగు): రాష్ట్రంలో ఎన్నికల ఫలితాల అనంతరం అక్కడక్కడా జరుగుతున్న కవ్వింపు చర్యలు, దాడులపై టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆరా తీశారు. కొన్ని చోట్ల వైసీపీ, టీడీపీ శ్రేణుల మధ్య నెలకొన్న ఉద్రిక్తతలు, ఘర్షణల విషయంపై ఆయన పార్టీ నేతల ద్వారా సమాచారం తెప్పించుకున్నారు. కవ్వింపు చర్యల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలుగు దేశం పార్టీ క్యాడర్‌కు చంద్రబాబు సూచించారు. నాయకులు సైతం అలెర్ట్ గా ఉండి?.ఎటువంటి దాడులు, ప్రతి దాడులు జరగకుండా చూడాలని పార్టీ ఎమ్మెల్యేలు, నేతలను ఆదేశించారు. ఈ విషయంలో పార్టీ క్యాడర్ పూర్తి సంయమనంతో ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఇతరులు రెచ్చగొట్టే చర్యలకు పాల్పడినా పూర్తి సంయమనం పాటించాలని అన్నారు. పోలీసు అధికారులు సైతం శాంతి భద్రతలు అదుపులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

## వైకాపాకు తొలి దెబ్బ

### పార్టీని వీడిన రావెల కిశోర్ బాబు

అమరావతి,జూన్7(షణ్ముఖవెలుగు): ఆంధ్రప్రదేశ్‌లో అధికారం కోల్పోయిన వైసీపీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. మాజీ మంత్రి రావెల కిశోర్ బాబుపార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఈమేరకు పార్టీ అధినేత జగన్‌కు రాజీనామా లేఖ పంపించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకు రాజ్యాధికారం వైసీపీతోనే సాధ్యమని పార్టీలో చేరానని, అయితే ఇటీవల జరిగిన ఎన్నికల్లో పార్టీని ప్రజలు తిరస్కరించారని అందులో పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం కృషి చేసేందుకు వైసీపీని వీడుతున్నట్లు వెల్లడించారు.



## రాష్ట్రంలో కుప్పకూలిన రాజ్యాంగ వ్యవస్థలు

- ఓడిన నేతలకు రక్షణ లేకుండా పోయింది
- ట్విట్టర్‌లో జగన్ ఆవేదన



అమరావతి,జూన్7(షణ్ముఖవెలుగు): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాజ్యాంగ వ్యవస్థలు కుప్పకూలి పోయాయని వైసీపీ అధినేత వైఎస్ జగన్ సోషల్ మీడియాలో ట్వీట్ చేశారు. చంద్రబాబు రాజకీయ కక్షసాధింపులతో ప్రజాస్వామ్యానికే పెనుముప్పు వచ్చింది, టీడీపీ యథేచ్ఛ దాడులతో ఆటవిక పరిస్థితులు తలెత్తాయని ఆయన పేర్కొన్నారు. యంత్రాంగం మొత్తం నిర్వీర్యం అయిపోయింది అని ఆరోపించిన ఆయన మిగతా 2లో..

## కొడాలి నాని ఇంటివద్ద ఉద్రిక్తత

### గుడ్లు, రాళ్లు విసిరిన దుండగులు

గుడివాడ,జూన్7(షణ్ముఖవెలుగు): కృష్ణాజిల్లా గుడివాడలో మాజీ ఎమ్మెల్యే కొడాలి నాని ఇంటి వద్ద ఉద్రిక్తత చోటుచేసుకుంది. టీడీపీ శ్రేణులు మాజీ మంత్రి కొడాలి నాని ఇంటి పై దాడికి యత్నించారు. ఎన్నికల్లో ఓడిపోతే రాజకీయ సన్యాసం చేస్తానంటూ ప్రకటించిన మాట నిలబెట్టుకోవాలంటూ డిమాండ్ చేశారు. ఈ క్రమంలో వైసీపీ మాజీ ఎమ్మెల్యే కొడాలి నాని ఇంటిపైకి రాళ్లు రువ్వారు, కోడి గుడ్లు విసిరేసి రచ్చరచ్చ చేశారు. అంతటితో ఆగకుండా కొడాలి నాని ఇంటి లోపలకి చొరబడే ప్రయత్నం చేయగా, తెలుగు తమ్ముళ్లను పోలీసులు అడ్డుకున్నారు. తెలుగు యువతను అడ్డుకునే ప్రయత్నంలో అక్కడ కాసేపు ఉద్రిక్తత చోటుచేసుకుంది. మిగతా 2లో..



## వైసిపి ఓటమి అర్థం కావడం లేదు

- ఇవిఎంలు ట్యాంపరింగ్‌పైనా అనుమానాలు
- రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య వ్యాఖ్య

హైదరాబాద్,జూన్7(షణ్ముఖవెలుగు): ఎన్నో సంక్షేమపథకాలు అమలు చేసినా జగన్ ఓడిపోవడం అర్థం కావడం లేదని వైకాపా ఎంపి, బిసినేత ఆర్ . కృష్ణయ్య వాపోయారు. ఇవిఎంల ట్యాంపరింగ్‌పైనా అనుమానాలు ఉన్నాయని అన్నారు. ఏపీలో వైసీపీ ఓటమిపై రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య స్పందించారు. దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలు జగన్ అందించారని.. ఎక్కడ ఏమి జరిగిందో ఇప్పటికీ మాకు అర్థం కావడం లేదని ఆయన పేర్కొన్నారు. ప్రజలందరూ వైసీపీకే ఓటు వేస్తున్నామని మిగతా 2లో..

# కొడాలి నాని ఇంటివద్ద ఉద్రిక్తత

మొదటిపేజీ తరువాయి..

మొదట కోడిగడ్లు విసురుతున్నప్పుడు వారిని అడ్డుకోలేకపోయిన పోలీసులు ఆ తరువాత స్పందించారు. కొడాలి నాని ఇంట్లోకి చొరబడేందుకు యత్నించిన సమయంలో మాత్రం టీడీపీ శ్రేణులను పోలీసులు వారించి అడ్డుకున్నారు. తెలుగు తమ్ముళ్లు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. అంతకుముందు కొడాలి నాని ఇంటి ముందు టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు. జై తెలుగుదేశం, జై టీడీపీ అంటూ నినాదాలు చేశారు. ఈ ఘటనతో గుడివాడలో కొడాలి నాని ఇంటి వద్దకు టీడీపీ శ్రేణులు భారీగా చేరుకున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ ఓడిపోతే తాను రాజకీయ సన్యాసం చేస్తానంటూ కొన్ని రోజుల కిందట గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నాని ప్రకటించారు. అయితే ఎన్నికల్లో ఆయనతో పాటు పార్టీ దారుణ వైఫల్యాన్ని చవిచూసింది. ఈ క్రమంలో కొడాలి నాని ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని తెలుగు తమ్ముళ్లు డిమాండ్ చేశారు. కాసేపు జై తెలుగుదేశం, జై చంద్రబాబు అంటూ నినాదాలు చేసిన పార్టీ కార్యకర్తలు ఆపై కొడాలి నాని ఇంటిపై రాళ్లు, కోడిగుడ్లతో దాడి చేశారు. అంతటితో ఆగకుండా వైసీపీ నేత ఇంట్లోకి చొచ్చుకెళ్లేందుకు తెలుగు తమ్ముళ్లు ప్రయత్నించగా వన్ టౌన్ సీఐ శ్రీనివాస్, పోలీసులు వారిని వారించే ప్రయత్నం చేశారు. అయినా వినకుండా బలవంతంగా కొడాలి నాని ఇంట్లోకి వెళ్లేందుకు తెలుగు యువత ప్రయత్నించడంతో పోలీసులు వారిని అడ్డుకోగా కాసేపు అక్కడ ఉద్రిక్తత చోటుచేసుకుంది.

# టీచర్లల బదిలీల్లో బొత్స చేతివాటం

మొదటిపేజీ తరువాయి..

ఒత్తిడి తెచ్చి టీచర్ల వద్ద డబ్బు వసులు చేసిన వారిపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు. విశాఖ ప్రజలు కబ్జా కోరుల నుంచి రాష్ట్రాన్ని టీడీపీ అధినేత చంద్రబాబు కాపాడారని తెలిపారు. బొత్స ఝూన్సీని విశాఖలో పెత్తనం కోసమే పోటీలో పెట్టారన్నారు. కూటమి ఇచ్చిన హామీలు అన్ని అమలు చేసి చూపిస్తామని స్పష్టం చేశారు. ఏపీ సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి విజయం చరిత్రలో నిలిచిపోతుందని తెలుగుదేశం పార్టీ గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ పేర్కొన్నారు. తమపై బాధ్యత ప్రజలు పెట్టారన్నారు. విద్యా శాఖలో జరిగిన అవినీతి ఎన్నికల ముందు తమ దృష్టికి వచ్చాయన్నారు. ఈ విషయంలో మాజీ మంత్రి బొత్స పై విచారణ వేసి చట్టపర్య మైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బొత్స వీటి పై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. డబ్బులు కోసమే బొత్స అధికారాన్ని వాడుకున్నారని పల్లా శ్రీనివాస్ ఆరోపించారు. టీచర్ల బదిలీలపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. బదిలీల కోసం బొత్స లంచాలు తీసుకున్నారని ఆరోపణలు వస్తున్న అంశంపై ఓ ప్రకటన విడుదల చేశారు. ÷ూష్ట్రంలోని పాఠశాల విద్యా శాఖ పరిధిలో గతంలో జరిగిన ఉపాధ్యాయుల బదిలీల నిలిపివేస్తూ తీసుకున్న నిర్ణయం, దరిమిలా దానిపై ఆరోపణలతో పత్రికలు వార్తాంశాలు ప్రచురించాయన్నారు. తనపై వ్యక్తిగతమైన ఆరోపణలు చేస్తూ ప్రచురితమైన వార్తాంశాలు పూర్తిగా అవాస్తవం, అభూత కల్పనలతో నా వ్యక్తిత్వ హననానికి చేస్తున్న ప్రయత్నం తప్ప మరొకటి కాదని చెప్పుకొచ్చారు.ఎన్నికలకు ముందు నుంచీ కూడా ఇవే ఆరోపణలతో అనేక సార్లు వార్తలు ప్రచురించాయని గుర్తు చేశారు. అప్పుడే ఖండించిన విషయాలను మీకు గుర్తు చేస్తున్నాను.ఇప్పుడు మరోసారి ఖండిస్తున్నాను, గర్హిస్తున్నానన్నారు. కొంత మంది ఉపాధ్యాయులు తమ ఆరోగ్య, కుటుంబ ఇతరత్రా ఇబ్బందులు, వివిధ వ్యక్తిగత సమస్యల రీత్యా బదిలీలు కోరుకుంటూ అర్జీ పెట్టుకోవడం జరిగింది. వాటిని పూర్తి పారదర్శకంగా పరిశీలించి క్షేత్ర స్థాయి నుంచి నివేదికలు తెప్పించుకున్న తరువాతనే అప్పట్లో నిర్ణయం తీసుకోవడమైందన్నారు. ఫలితాలు వెలువడిన వెంటనే ఈ బదిలీలు నిలిపేయాల్సిందిగా సంబంధిత అధికారులను తానే స్వయంగా కోరడం జరిగిందన్నారు. ప్రస్తుతం కొత్త ప్రభుత్వం వస్తున్నందున ఈ విషయంలో వారు తమకు నచ్చిన నిర్ణయం తీసుకోవచ్చు. బదిలీల కోసం అర్జీచేసుకున్న ఉపాధ్యాయుల సమస్యలను పరిగణలోకి తీసుకుంటారా? లేదా? అన్నది కొత్త ప్రభుత్వం ఇష్టం. వాస్తవాలు ఇలా ఉంటే బదిలీలకోసం లంచాలు తీసుకున్నారంటూ తప్పుడు ఆరోపణలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను. అలాంటి తప్పుడు పనులు చేయాల్సిన అగత్యం, అవసరం మాకు లేవని చెప్పుకొచ్చారు. దాదాపుగా పదిహేను వందల మంది ఉపాధ్యాయులకు ఎన్నికలకు ముందు బదిలీలు చేపట్టారు. వారి వద్ద నుంచి పెద్ద ఎత్తన నగదు తీసుకన్నారని ఆరోపణలు వస్తున్నాయి. వైసీపీ ఓడిపోవడంతో మంత్రిగా బొత్స పదవి కూడా పోయింది. అయితే బదిలీలు మాత్రం జరగలేదు. దీంతో డబ్బులు ఇచ్చిన ఉపాధ్యాయులు ఆందోళనకు సిద్ధమవతు?న్నారు. డబ్బులు ఇచ్చినా బదిలీలు జరగలేదని ధర్నాకు సిద్ధమయ్యారన్న ప్రచారం జరుగుతోంది. ఈ విషయంలో అందరూ బొత్స సత్యనారాయణ వైపే చూస్తున్నారు. దీంతో ఆయన .. బదిలీలు జరగలేదని.. అందులో తప్పేమీ లేదని అంటున్నారు.

# సిఎస్‌గా బాధ్యతలు చేపట్టిన నీరభ్ కుమార్

మొదటిపేజీ తరువాయి..

కలిసి వెళ్లారు. ఈ క్రమంలోనే సీఎంవోలో విధులు నిర్వహిస్తున్న ముగ్గురు ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్ కుమార్ ప్రసాద్ ఆదేశాలు జారీ చేశారు. పూనం మాలకొండయ్య, రేవు ముత్యాలరాజు, నారాయణ భరత్ గుప్తా ఈ ముగ్గురు ఐఏఎస్ అధికారులు జీఏడీకి రిపోర్టు చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. మరో వైపు నూతన సీఎస్‌గా నియమితులైన నీరభ్ కుమార్ ప్రసాద్ సచివాలయంలోని మొదటి బ్లాక్‌లో బాధ్యతలు చేపట్టారు.



# మోదీ నాయకత్వానికి జనసేన మద్దతు

మొదటిపేజీ తరువాయి..

కన్యాకుమారి వరకు ఆయన స్ఫూర్తిగా నిలిచారు. మోదీ ప్రధానిగా ఉన్నంత వరకు ఏ దేశానికీ భారత్ తలొగ్గదు. మీ నేతృత్వంలో పనిచేయడాన్ని గర్వంగా భావిస్తున్నాం‘ అని పవన్ కల్యాణ్ అన్నారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై ప్రధాని నరేంద్రమోదీ ప్రశంసలు కురిపించారు. ఇక్కడ కూర్చున్న వ్యక్తి పవన్ కాదు తుపాను అని ప్రత్యేకంగా అభినందించారు. దక్షిణాది రాష్ట్రాల గురించి ప్రస్తావించిన సందర్భంగా ఏపీ నేతలను కొనియాడారు. పాత పార్లమెంట్ భవనంలో ఎన్డీయే ఎంపీల సమావేశం జరిగింది. కూటమి లోక్‌సభా పక్షనేతగా మోదీ పేరును భాజపా నేతలు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరీ ప్రతిపాదించారు. భాగస్వామ్య పార్టీలు దీనికి మద్దతు పలుకుతూ మోదీని ఏకగ్రీవంగా ఎన్నుకుంటున్నట్లు ప్రకటించాయి. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. ఏపీలో దక్కిన విజయం ప్రజల ఆకాంక్షలకు అద్దం పట్టిందన్నారు. చంద్రబాబుతో కలిసి చరిత్రాత్మక విజయం సాధించామన్న ఆయన..ఆ సమావేశంలోనే ఉన్న పవన్‌ను అభినందించారు.

# రాష్ట్రంలో కుప్పకూలిన రాజ్యాంగ వ్యవస్థలు

మొదటిపేజీ తరువాయి..

వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలపైనా ఉన్మాదంతో దాడులు చేస్తున్నారని అన్నారు. పార్టీ నుంచి పోటీ చేసిన అభ్యర్థులకు రక్షణెళి లేకుండా పోయిందని అంటూ వల్లభనేని వంశీ, కొడాలి నాని, దేవినేని అవినాష్ ఇళ్లపై టీటీపీ కార్యకర్తల దాడిని పరోక్షముగా ప్రస్తావించారు. ఉన్నత చదవులకు కేంద్రాలైన యూనివర్శిటీల్లో ఆచార్యులపై దౌర్జన్యాలకు దిగి వారిని భయభ్రాంతులకు గురిచేస్తున్నారని అంటూ ఎస్వీ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ శ్రీకాంత్ రెడ్డి మీద పలువురు నిరసనకు దిగిన అంశాన్ని పరోక్షంగా ప్రస్తావించారు. గడచిన ఐదేళ్లలో పాలనా సంస్కరణలు, పేదలను ఆదుకునే కార్యక్రమాలతో దేశంలో రాష్ట్రానికి వచ్చిన పేరు ప్రఖ్యాతులన్నింటినీ దెబ్బతీసి కేవలం మూడురోజుల్లోనే హింసాయుత రాష్ట్రంగా మార్చారని ఆయన అన్నారు. ప్రజాస్వామ్యానికి, పౌరస్వేచ్ఛకు తీవ్ర భంగం వాటిల్లుతోందని, గౌరవ గవర్నర్ జోక్యం చేసుకోవాలని మరోసారి విజ్ఞప్తి చేస్తున్నానని అన్నారు. హింసాయుత ఘటనల్లో బాధితులైన పార్టీ కార్యకర్తలకు, నా అన్నదమ్ములకు, నా అక్కచె÷–లలెమ్మలకు వైసీపీ తోడుగా నిలుస్తుందని భరోసా ఇస్తున్నానని వైఎస్ జగన్ పేర్కొన్నారు.

# వైకాపాకు తొలి దెబ్బ

మొదటిపేజీ తరువాయి..

సంక్షేమం, సమగ్ర అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమని కూటమికి చారిత్రక విజయం సాధించిపెట్టారని చెప్పారు. చంద్రబాబు నాయకత్వంలో సాంఘిక, గిరిజన సంక్షేమ శాఖ మంత్రిగా సమర్థవంతంగా పనిచేసి పేద ప్రజలకు సేవచేశానని తెలిపారు. దురదృష్టవశాత్తూ కొన్ని కారణాల వల్ల టీడీపీలో కొనసాగలేకపోయానని చెప్పారు. త్వరలోనే ఎస్సీ వర్గీకరణ సమస్యకు పరిష్కారం లభిస్తుందని విశ్వస్తున్నాని తెలిపారు. రావెల కిశోర్ బాబు బ్యూరోక్రాట్, పదవి వదిలి 2014 అసెంబ్లీ ఎన్నికల కన్నా ముందు తెలుగుదేశం పార్టీలో చేరారు. చంద్రబాబు హయాంలో ఏర్పడిన ప్రభుత్వంలో మంత్రిగా పనిచేశారు. 2019లో టీడీపీ ఓడిపోవడంతో వైసీపీలో చేరారు. తర్వాత బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఏపీ వ్యవహారాలను కొద్దిరోజులు చూశారు. అంతలో మళ్లీ వైసీపీకి వచ్చేశారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో వైసీపీ దారుణంగా ఓడిపోయిన సంగతి తెలిసిందే. దాంతో పార్టీకి రావెల కిశోర్ బాబు రాజీనామా చేశారు.

# ఎన్‌డిఎ పక్షనేతగా మోడీ ఏకగ్రీవ ఎన్నిక

మొదటిపేజీ తరువాయి..

ఈ సమావేశానికి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కూడా హాజరయ్యారు. ఈ ప్రతిపాదనకు నూతన ఎంపీలు అందరూ ఆమోదం తెలిపారు. దీంతో మూడోసారి ప్రధాన మంత్రిగా నరేంద్ర మోదీ బాధ్యతలు చేపట్టేందుకు మార్గం సుగుమమైంది. ఈ ప్రతిపాదనను ఎన్‌డిఎ నేతలు రాష్ట్రపతి ముర్మకు అందచేస్తారు. ఈ నెల 9న సాయంత్రం 6 గంటలకు రాష్ట్రపతి భవన్‌లో మోడీ ప్రమాణస్వీకార కార్యక్రమం ఉంటుంది. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ మోడీని ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు. నరేంద్ర మోడీ అంతర్జాతీయంగా దేశానికి ప్రతిష్ట తీసుకొచ్చారని అన్నారు చంద్రబాబు. ప్రపంచంలోనే ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థకు మోడీ నాయకత్వం వహిస్తున్నారని అన్నారు. మోడీ నేతృత్వంలో భారత్ అగ్రదేశంగా ఎదుగుతుందని అన్నారు. ఏం సాధించాలన్న విజన్ కావాలని, మోడీ విజన్ ఉన్న నాయకుడని అన్నారు. భారత్ అగ్రదేశంగా ఎదగటానికి ఇది గొప్ప అవకాశం ఉందని అన్నారు. మొదటి నుండి ఎన్డీయేతో టీడీపీకి మంచి సంబంధాలు ఉన్నాయని అన్నారు. తనకు ఏ ఇజాలు తెలియవని, మానవత్వమే తన ఇజం అని ఎన్టీఆర్ అన్నారని గుర్తు చేశారు. తన జీవితంలోనే ఇదొక గొప్ప సందర్భమని అన్నారు. ఎన్నికల సమయంలో కీలక ప్రచార సభల కోసం మోడీ వచ్చారని అన్నారు. నరేంద్ర మోడీ నాయకత్వంపై తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ప్రశంసల జల్లు కురిపించారు. భారత్‌కు సరైన సమయంలో సరైన నాయకుడు దొరికారని, ఆయన నరేంద్ర మోదీ అని చంద్రబాబు పొగిడారు. నరేంద్ర మోడీకి విజన్, ఉత్సాహం ఉన్నాయని, పరిపూర్ణ కార్యదక్షత కలిగిన నాయకుడని అన్నారు. తన విధానాలన్నింటినీ నిజమైన స్ఫూర్తితో అమలు చేస్తున్నారని అన్నారు. ప్రస్తుతం భారత్‌కు చాలా మంచి అవకాశమని, ఇప్పుడు మిస్ అయితే ఎప్పటికీ నష్టపోతామని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

‘ఎన్డీయేను అధికారంలోకి తీసుకురావడానికి మోదీ రేయింబవళ్లు కష్టపడ్డారు. ఎన్డీఏ అద్భుత మెజారిటీ సాధించింది. ఎంతోమంది నేతలను చూశాను కానీ మోదీ లాంటి పవర్‌ఫుల్ నేతలను ఎక్కడా



చూడలేదు. ఏపీలో మోదీ కీలక ప్రచార సభలకు హాజరయ్యారు. మేకిన్ ఇండియా విజన్‌తో దేశాన్ని ముందుండి నడిపించారు. మోదీ విజన్ వల్లే దేశం అభివృద్ధిలో దూసుకుపోతోంది. అంతర్జాతీయ స్థాయిలోనూ భారత్ పేరు ప్రఖ్యాతులను మోదీ ఇనుమడింపజేశారు‘ అని చంద్రబాబు ప్రశంసించారు. మోదీ విజన్, సమర్థత దేశానికి ఎంతో అవసరని ఈ సందర్భంగా చంద్రబాబు వ్యాఖ్యానించారు. దేశానికి మోదీ ఎన్నో అద్భుత విజయాలు అందించారని, దేశంలో యువశక్తి ఐటీ రంగంలో దూసుకుపోతోందని ప్రస్తావించారు. ప్రపంచంలో ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థకు మోదీ నాయకత్వం వహిస్తున్నారని, ఏం సాధించాలన్నా ఒక విజన్ ఉండాలని, మోదీ విజన్ ఉన్న నాయకుడని చంద్రబాబు మెచ్చుకున్నారు. ఇక లోక్‌సభ ఎన్నికల్లో గెలిచిన నూతన ఎంపీలు అందరినీ ఆయన అభినందించారు.

# రాష్ట్రపతి ముర్ముతో మోడీ భేటీ

మొదటిపేజీ తరువాయి..

మమ్మల్ని ఆశీర్వదించారని.. దేశ ప్రజల ఆశయాలకు అనుగుణంగా ముందుకెళ్తామని మోదీ అన్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఎన్డీయే ప్రభుత్వానికి మద్దతిచ్చే ఎంపీల జాబితాను రాష్ట్రపతికి అందించామని.. ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాలని కోరినట్లు చెప్పారు. ఈ నెల 9న ఆదివారం ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు రాష్ట్రపతికి తెలియజేశామని వెల్లడించారు.ఢిల్లీలోని పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో ఎన్డీయే కూటమి నేతలు శుక్రవారం ఉదయం కీలక సమావేశం నిర్వహించారు. టీడీపీ అధినేత చంద్రబాబుతో పాటు జనసేన అధినేత పవన్ కల్యాణ్, జేడీయూ చీఫ్ నితీశ్ కుమార్,ఏక్‌నాథ్ షిండే, చిరాగ్ పాశ్వాన్ తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజ్ నాథ్ సింగ్ ఎన్డీయే పక్షనేతగా మోదీని ప్రతిపాదించగా ఎంపీలంతా ఆమోదించారు. ఈ క్రమంలో ఆయన మూడోసారి ప్రధానిగా ఈ నెల 9న కర్తవ్యపథ్‌లో ప్రమాణం చేయనున్నారు. ఆదివారం సాయంత్రం 6 గంటలకు మోదీ బాధ్యతలు చేపట్టేలా ముహూర్తం ఖరారు చేశారు. ఆ రోజు ప్రధానితో పాటు కొందరు మంత్రులు కూడా ప్రమాణస్వీకారం చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.ఎన్డీయే ప్రభుత్వానికి మద్దతిచ్చే ఎంపీల జాబితాను రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు అందజేశామని ప్రధాని మోదీ తెలిపారు. ఆజాదీ కా అమృత్ ఉత్సవాల తర్వాత జరిగిన మొదటి ఎన్నికలు ఇవి. దేశానికి మరింత సేవ చేయాలని ప్రజలు మమ్మల్ని ఆశీర్వదించారు. దేశ ప్రజల ఆశయాలకు అనుగుణంగా ముందుకెళ్తాం. ప్రజల ఆకాంక్షల మేరకు



మరింత ఉత్సాహంగా పని చేస్తాం. ఇవాళ ఉదయమే ఎన్డీయే నేతలంతా కలిసి చర్చించాం. ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాలని రాష్ట్రపతిని కోరాం. ఆదివారం ప్రమాణ స్వీకారం చేస్తామని రాష్ట్రపతికి తెలియజేశాం అని మోదీ తెలిపారు. మోదీ ప్రమాణ స్వీకార ఈ కార్యక్రమానికి రావాలని పలువురు దక్షిణాసియా నేతలకు ఆహ్వానాలు అందాయి. మాల్దీవ్స్ ప్రెసిడెంట్ మహమ్మద్ ముయిజ్జును కూడా పిలిచారు. మయిజ్జు మోదీకి అభినందనలు కూడా తెలిపారు. ఆయన ఆ ఆహ్వానాన్ని స్వీకరించారు.

గతకొంత కాలంగా మయిజ్జు చైనా దేశానికి అనుకూలంగా పని చేస్తూ.. భారత్ కు వ్యతిరేకంగా పలు నిర్ణయాలు తీసుకున్నారు. ఇరు దేశాల మధ్య దౌత్య సంబంధాలు కూడా దూరమవుతున్నట్లు కనిపిస్తుంది. శ్రీలంక, బంగ్లాదేశ్, భూటాన్, నేపాల్, మారిషస్ దేశాల నేతలకు ప్రమాణస్వీకారానికి రావాల్సిందిగా ఆహ్వానాలు అందాయి. ప్రమాణ స్వీకారోత్సవానికి మోదీ ఆయనను ఆహ్వానించినట్లు శ్రీలంక అధ్యక్షుడు రణిల్ విక్రమసింఘే కార్యాలయ మీడియా విభాగం తెలిపింది. విక్రమసింఘే ఆహ్వానాన్ని అంగీకరించారని, ఎన్నికల విజయంపై మోదీకి ఫోన్‌లో అభినందనలు తెలిపారు. బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా, నేపాల్ నేత పుష్ప కమల్ దహాల్ ప్రచండ కూడా వేడుకకు హాజరు కావాల్సిందిగా కోరారు.

# చంద్రబాబు ప్రమాణానికి చురుకుగా ఏర్పాట్లు

మొదటిపేజీ తరువాయి..


పోటీ పడుతున్నారు. జనసేన కోరుకుంటే నాదెళ్లకు ఆ పదవి దక్కవచ్చు. ఇకపోతే శాసనసభ వ్యవహారాలపై పట్టున్న నేతనే ఎన్నుకునే అవకాశం ఉంది. అయితే స్పీకర్ పదవి కోసం పోటీ పడుతున్న వారిలో ప్రముఖంగా వినిపిస్తోన్న పేరు రఘురామ కృష్ణరాజు. ఉండి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేసి గెలుపొందారు. 2019 ఎన్నికల్లో నరసాపురం నుంచి పోటీ చేసి గెలుపొందిన సంగతి తెలిసిందే. తొలి నుంచి వైసీపీ, జగన్ లక్ష్యంగా విమర్శలు చేయడంతో టా÷–గ్గ్ ÷ట్ అయ్యారు. అందుకోసమే నాలుగున్నరేళ్లు ఢిల్లీలో ఉండాల్సిన పరిస్థితి వచ్చింది. అక్రమ కేసు బనాయించి రఘురామను వైసీపీ ప్రభుత్వం అరెస్ట్ చేయించింది. ఆ తర్వాత టీడీపీలో చేరి, ఉండి నుంచి పోటీ చేసి, గెలుపొందారు. తనకు స్పీకర్ పదవి కావాలని టీడీపీ అధినేత చంద్రబాబును రిక్వెస్ట్ చేసినట్టు తెలుస్తోంది.రఘురామ తర్వాత ప్రముఖంగా వినిపిస్తోన్న పేరు కళా వెంకట్రావు. రాష్ట్ర విభజన తర్వాత తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్ష పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సారి చీపురుపల్లిలో మంత్రి బొత్స సత్యనారాయణను మట్టి కరిపించారు. తనకు స్పీకర్ పదవి కావాలని కళా వెంకట్రావ్ అడుగుతున్నారని తెలిసింది.కళా వెంకట్రావు తర్వాత మరొకరి పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. సీనియర్ నేత ఆనం రాంనారాయణ రెడ్డి స్పీకర్ పదవిని ఆశిస్తున్నారు. ఆత్మకూరు నుంచి పోటీ చేసిన రాం నారాయణ రెడ్డి మేకపాటి విక్రమ్ రెడ్డిపై 7 వేల పైచిలుకు ఓట్ల తేడాతో విజయం సాధించారు. ఉమ్మడి రాష్ట్రంలో మంత్రిగా పనిచేసిన అనుభవం ఉంది. స్పీకర్ పదవి చేపట్టాలని ఆసక్తితో ఉన్నారు. ఇదే విషయం చంద్రబాబుతో చెప్పారని తెలిసింది. వీరేకాక మరో ఇద్దరు, ముగ్గురు కూడా స్పీకర్ పోస్ట్ కోసం పట్టు బడుతున్నారు.

# ఎన్‌డీఎ అంటేనే సుపరిపాలన


మొదటిపేజీ తరువాయి..

ప్రజలకు అవకాశమిచ్చారు. దేశం కోసం నిబద్ధత కలిగిన బృందం ఇది. ఎన్డీయే అంటేనే సుపరిపాలన. పేదల సంక్షేమమే మనందరి ప్రథమ కర్తవ్యం. దేశ అభివృద్ధి చరిత్రలో కొత్త అధ్యాయం లిఖించాం. వికసిత్ భారత్ స్వప్నాన్ని సాకారం చేసి తీరుతాం. మన కూటమి అసలైన భారత్ స్ఫూర్తిని చాటుతుంది. ఎన్నికల ముందు పొత్తు పెట్టుకున్న కూటమి ఇంతగా ఎప్పుడూ విజయవంతం కాలేదు. ప్రభుత్వం ఏర్పాటు కావాలంటే సంఖ్యాబలం అవసరం.

దేశాన్ని నడపాలంటే సర్వసమ్మతం కావాలి. కూటమిలో చురకలంటించారు. తమ కూటమి నాయకుడిగా నరేంద్ర మోదీని ఎన్డీయే నేతలంతా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దీనిపై మోదీ మాట్లాడుతూ.. తన మిత్రపక్షాలకు కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే క్యాబినెట్ బెర్త్‌ల విషయంలో బురిడీ కొట్టించేవారుంటారని జాగ్రత్త అని చెప్పారు. ఈసందర్భంగా ఆయన చెప్పిన మాటలతో కూటమి ఎంపీలంతా చిరునవ్వులు చిందించారు. కొంతమంది మీ దగ్గరకు వచ్చి, క్యాబినెట్ బెర్త్ ఇప్పిస్తామని చెప్తారు. టెక్నాలజీ ఏ స్థాయిలో ఉందంటే.. నా సంతకాలతో ఉన్న జాబితా బయటకు రావొచ్చు. ఇలాంటి చర్యలతో ఎలాంటి ప్రయోజనం ఉండదు.



పరస్పర విశ్వాసమే ప్రధానం. అన్ని అంశాల్లో ఏకగ్రీవ నిర్ణయాలే లక్ష్యం‘ అని మోదీ అన్నారు. ఇక ఔఆం అంటే ’న్యూ ఇండియా, డెవలప్‌డ్ ఇండియా, ఆస్పిరేషనల్ ఇండియా’ అని కొత్త అర్థం చెప్పారు. దక్షిణాది ప్రజలు ఎన్డీయేను ఆదరించారు. కర్ణాటక, తెలంగాణలో ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏర్పడ్డాయి. అతి తక్కువ కాలంలోనే అక్కడి ప్రభుత్వాలు ప్రజల విశ్వాసం కోల్పోయాయి. లోక్‌సభ ఎన్నికల్లో ఆ రాష్ట్రాల్లోని ప్రజలు భాజపాకు అండగా నిలిచారు. తమిళనాడులో సీట్లు గెలవలేకపోయినా ఓట్లు పెరిగాయి. కేరళలోనూ మా కార్యకర్తలు ఎన్నో బలిదానాలు చేశారు. తొలిసారి అక్కడి నుంచి మా ప్రతినిధి సభలో అడుగుపెడుతున్నారు. అరుణాచల్, సిక్కింలో క్లీన్‌స్వీప్ చేశాం. ఏపీ ప్రజలు కూటమికి పెద్ద ఎత్తున మద్దతిచ్చారు. చంద్రబాబుతో కలిసి చారిత్రక విజయాన్ని సొంతం చేసుకున్నాం. ఏపీలో ఇంత భారీ విజయం ప్రజల ఆకాంక్షలను అద్దం పట్టిందని మోదీ కొనియాడారు. ఎన్నికల్లో ఎన్డీయే ఘన విజయం సాధించింది. అయినా కూడా విపక్షాలు మన విజయాన్ని తిరస్కరించేందుకు ప్రయత్నించాయి. మనం ఓడిపోయామని చిత్రీకరించాలని చూశాయి. కానీ, మనకు ఓటమి లేదని దేశ ప్రజలకు తెలుసు. ఎన్నికల ముందు ఈవీఎంలను కొందరు సందేహించారు. ఫలితాల తర్వాత అవన్నీ పటాపంచలయ్యాయి. ఇకనైనా విపక్షాలు పార్లమెంట్‌లోకి వచ్చి చర్చల్లో పాల్గొంటాయని భావిస్తున్నానని మోదీ



అలాంటి కుట్రలకు చిక్కొద్దని ఎంపీలను కోరుతున్నాను. ఈ విషయంలో విపక్ష కూటమికి డబుల్ పీహెచ్‌డీ ఉంది. వారు తమ నైపుణ్యాలను ఉపయోగించే అవకాశం ఉంటుంది. వదంతులకు దూరంగా ఉండండి. సంచలనాల కోసం చేసే ఇలాంటి ప్రయత్నాలతో దేశాన్ని నడపించలేం‘ అని నవ్వుతూనే హెచ్చరిక చేశారు. నకిలీ సమాచార వ్యాప్తిని ఉద్దేశించే ఆయన ఈవిధంగా స్పందించారు. ఇక ఈ ప్రసంగంలో పలు అంశాలను ప్రస్తావించారు. ఔఆం అంటే ’న్యూ ఇండియా, డెవలప్‌డ్ ఇండియా, ఆస్పిరేషనల్ ఇండియా’ అని కొత్త అర్థం చెప్పారు. విపక్ష నేతలపై విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ ఇప్పటికీ తన శక్తి సామర్థ్యాలను తెలుసుకునే ప్రయత్నం చేయట్లేదని ఎద్దేవా చేశారు. మరో పదేళ్లయినా ఆ పార్టీ 100 స్థానాల మార్క్‌ను దాటలేదు అని వ్యంగ్యాస్త్రాలు విసిరారు.

# వైసిపి ఓటమి అర్థం కావడం లేదు

మొదటిపేజీ తరువాయి..

చెప్పారని పేర్కొన్నారు. ఓటమిపై లోతైన విశ్లేషణ జరుగుతుందన్నారు. జగన్‌ను ప్రజలు వద్దు అనుకోలేదని.. ఎక్కడ తప్పు జరిగింది..ఈవీఎంలో ఏమైనా లోపం ఉందా అనే అనుమానం ఉందన్నారు. జగన్ అహంకారంతో ఓడిపోలేదన్నారు. ఏపీ అభివృద్ధిపై కొత్త ప్రభుత్వం ఏమీ చేస్తుంది అనే అంశంపై తాను ఇప్పుడే స్పందించనని వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ 135, జనసేన 21, వైఎస్సార్‌సీపీ 11, బీజేపీ 8 స్థానాల్లో గెలుపొందిన విషయం తెలిసిందే. ప్రభుత్వ ఏర్పాటుకు పూర్తిస్థాయి మెజార్టీ సాధించింది టీడీపీ. ఈ నేపథ్యంలో 12వ తేదీన చంద్రబాబు నాయుడు ఏపీ సీఎంగా ప్రమాణస్వీకారం చేయనున్నారు.



# శ్రీవారిని దర్శించుకున్న ఎన్నికల ప్రధానాధికారి

మొదటిపేజీ తరువాయి..

తీసుకునేందుకు సిద్ధంగా ఉందని చెప్పారు. ÷ునీ నటుడు శివాజీ కూడా శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయం బయట ఆయన మీడియాతో మాట్లాడుతూ..ఎపికి స్వర్ణయుగం మొదలైందని, కూటమి ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్ అద్భుతమైన ప్రగతి సాధిస్తోందని అన్నారు. ఇదిలావుంటే సార్వత్రిక ఎన్నికలను విజయవంతంగా నిర్వహించిన సిఇఒ ముఖేష్ కుమార్ మీనాకు, నూతన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన నీరబ్‌కుమార్ ప్రసాద్‌కు ఎపి జెఎసి అమరావతి అభినందనలు తెలిపింది. ఈ మేరకు ఎపి జెఎసి అమరావతి ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, స్టేట్ జనరల్ సెక్రటరీలు వలిశెట్టి దామోదరరావు, ఎపి రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె రమేష్‌కుమార్ శుక్రవారం వారిని కలిసి అభినందనలు తెలిపారు.

## బాలకృష్ణను కలిసిన పలువురు సినీ దర్శకులు

### అనిల్ రావిపూడి తదితరుల అభినందనలు

**అమరావతి,జూన్7(షణ్ముఖవెలుగు):** నందమూరి బాలకృష్ణకు టాలీవుడ్ దర్శకులు శుభాకాంక్షలు తెలిపారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో హిందూపురం నుంచి ఆయన అక్కడ భారీ మెజారిటీతో మూడోసారి విజయం సాధించిన సంగతి తెలిసిందే. దీంతో సినీ ప్రముఖులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈనేపథ్యంలో టాలీవుడ్ దర్శకులు ఆయన్ని కలిసి అభినందించారు. అనిల్ రావిపూడి, బాబీ, గోపీచంద్ మలినేని బాలకృష్ణను కలిశారు. ప్రస్తుతం ఈ ఫొటోలు ఎక్స్‌లో సందడి చేస్తున్నాయి. బాలకృష్ణ అభిమానులు వాటిని షేర్ చేస్తున్నారు. సినిమాల విషయానికొస్తే.. ప్రస్తుతం బాబీ దర్శకత్వంలో బాలయ్య ఓ సినిమాలో నటిస్తున్నారు. ఇందులో బాలీవుడ్ నటుడు బాబీ డియోల్ విలన్‌గా కనిపించనున్నారు. ఇక ఈ సినిమాలో బాలకృష్ణ రెండు కోణాలున్న పాత్రలో కనువిందు చేయనున్నట్లు తెలుస్తోంది. చాలా సంవత్సరాల తర్వాత ఆయన క్లాసీ లుక్‌లో కనిపించనున్నారట. పొలిటికల్ బ్యాక్‌డ్రాప్ నేపథ్యం ఉంటుందని టాక్. ఇందులో మలయాళం అగ్ర హీరో కూడా నటిస్తున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. ఇటీవల విడుదల చేసిన దీని ప్రచార చిత్రానికి మంచి ప్రేక్షకాదరణ వచ్చింది. ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ సంస్థతో కలిసి సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య నిర్మిస్తున్నారు. అలాగే రజనీకాంత్ హీరోగా నెల్సన్ దిలీప్‌కుమార్ తెరకెక్కించనున్న ’జైలర్2’లోను బాలకృష్ణ అతిథిపాత్రలో కనిపించనున్నట్లు వార్తలు వస్తున్నాయి.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక
ప్రకాశం

# శంకుస్థాపన సరే... నిర్మాణం ఎప్పుడో..?

## అడుగు ముందుకు కదలని వరికపూడిశెల ప్రాజెక్టు పనులు

### ప్రాజెక్టు నిర్మాణంపై నీలి నీడలు

### రైతన్నల కష్టాలు తీరేదెప్పుడో.?



**(షణ్ముఖ వెలుగు బ్యూరో, ప్రకాశం, జూన్ 7)**

ఓట్ల కోసం పాలకులు ఎన్ని విన్యాసాలైనా చేస్తారు.. అదే క్రమంలో గత ఏడాది నవంబర్ 15వ తేదిన పల్నాడు, ప్రకాశం జిల్లాలోని 24,900 ఎకరాలకు సాగునీరు, పలు గ్రామాలకు తాగునీరు అందించే వరికపూడి 30 ప్రాజెక్టుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. అయితే నిధులు వెంటనే మంజూరు చేసి యుద్ధ ప్రాతిపదికన పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. శంకుస్థాపన చేసి ఆరు నెలలు కావస్తున్నా కనీసం టెండర్లు సైతం పిలవలేదు.

**వరికపూడిశెల ప్రాజెక్టు చరిత్ర ఇదీ..**

నాగార్జునసాగర్ నిర్మాణంతో ప్రకృతి సిద్ధంగా ముఖం చాటేసిన వర్షాలు, ఎడాపెడా తవ్విన వ్యవసాయ బోర్లతో అడుగంటిన భూగర్భజలాలు. ఇవి ప్రకాశం, గుంటూరు జిల్లాల రైతన్నలను పడరాని పాట్లకు గురి చేస్తున్న పరిస్థితులు. వీటిని అధిగమించేందుకు 1952 నుంచి సాగుతున్న రైతు సంఘాల నాయకుల ఆందోళనల నేపథ్యంలో ఏకంగా ఇద్దరు ముఖ్యమంత్రులు తమ, తమ పదవీకాలంలో ఓ ఎత్తిపోతల పథకానికి శిలాఫలకాలు వేశారు. అయితే ఆటవీశాఖ అనుమతులు, నిధుల కేటాయింపులో జాప్యం వెరసి దాని నిర్మాణాన్ని వెక్కిరించాయి. సాగు నీటి కష్టాలు ఎదురవుతున్న నేపథ్యంలో ఈ మేరకు ఆ ప్రాజెక్టు ఆవస్యకథ 2018లో మరోమారు తెర మీదకు వచ్చింది. అదే వరికపూడిశెల (దొమ్మర్లగొంది) ప్రాజెక్టు. ఇది కార్యరూపం దాలిస్తే ప్రకాశం, గుంటూరు జిల్లాల పరిధిలోని ఐదు మండలాల్లో 55 వేల ఎకరాల ఆయకట్టు సాగులోకి రావడమే కాకుండా కర్షకుల కష్టాలు గట్టెక్కుతాయి. పుల్లలచెరువు మండలంలో 11 చెరువులు 3800 ఎకరాల ఆయకట్టు సాగులోకి రానుంది. ప్రాజెక్టు నిర్మాణం చేయాలంటూ 2018 డిశంబర్ 9వ తేదీన రైతుల సంఘాల నాయకులు ఆధ్వర్యంలో పుల్లలచెరువులో సభను నిర్వహించి ప్రాజెక్టు ఆవస్యకథను వివరించారు. అప్పట్లో ప్రభుత్వం మారడంతో పాటు జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. దీంతో తిరిగి నైతన్నలకు కొత్త ఆశలు చిగురించాయి. ప్రభుత్వం కూడా ప్రాజెక్టు నిర్మిస్తామని హామీ ఇచ్చింది. ఎట్టకేలకు గత ఏడాది నవంబర్ 15వ తేదిన ముఖ్యమంత్రి ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసినా నేటికీ పనులు ప్రారంభించలేదు.

**ఐదు మండలాలకు వరమే..**

ప్రకాశం జిల్లా పుల్లలచెరువు మండలంతో పాటు గుంటూరు జిల్లా వెల్దుర్తి, దుర్గి, కారంపుడి, బొల్లాపల్లి మండలానికి వరికపూడిశెల ద్వారా సాగు నీటిని అందించాలనేది ప్రతిపాదన. గుంటూరు జిల్లా వెల్దుర్తి మండలం జెండా పెంట తండా సమీపంలోని కృష్ణానది నుంచి వజ్రాలపాడు చెరువుకు నీటిని తరలించి అక్కడ నుంచి ఆయా మండలాల పరిధిలోని 55 వేల



ఎకరాలకు సాగునీటిని అందించాలనేది ప్రణాళిక. దాని ప్రకారం చెరువులు ముందుగా నింపి వాటి ద్వారా పొలాలకు నీటిని పారించాలి. అయితే ప్రస్తుతం వర్షాభావం నెలకొనడం, బోర్లు వట్టిపోవడంతో పంటలు నిలువునా ఎండిపోతుండగా రైతుల కళ్ళల్లో వరికపూడిశెల కోసం ఎదురుచూపులు కనిపిస్తున్నాయి. తర్వాత అధికారంలోకి వచ్చిన వైఎస్ రాజశేఖరరెడ్డి సీఎంగా 2008లో ఇదే మండలంలోని గంగలకుంట వద్ద శిలాఫలకం వేశారు. ముక్కలు ముక్కలుగా పనులు చేస్తే భారీ వ్యయమవుతుందని అధికారులు నివేదిక ఇవ్వడంతో పథకం ఊసే లేకుండా పోయింది. ఈ నేపథ్యంలో జలసిరికి హారతీ ఇచ్చేందుకు, అనుపు-కొప్పునూరు ఎత్తిపోతల పథకాల ప్రారంభానికి 2017 సెప్టెంబరు 14న నాగార్జున సాగర్కు వచ్చిన సంధర్భంగా సీఎం చంద్రబాబు అప్పట్లో వరికపూడిశెలను అమలు చేస్తామని ప్రకటించడం, రాష్ట్ర జలవనరుల శాఖ, నీటి పారుదల అభివృద్ధి సంస్థ (ఐడీసీ) సంయుక్త సర్వే చేస్తుండడంతో కర్షకుల్లో మళ్ళీ ఆశలు చిగురించాయి. అయితే అటవీ ప్రాంతంలో పైపులైను వేయాల్సి వుండగా అనుమతులు సైతం వచ్చాయి.

**భారీగా పెరుగుతున్న వ్యయం..**

జలవనరుల శాఖ, ఐడీసీ అధికారులు క్షేత్రస్థాయిలో సేకరించిన గణాంకాల ప్రకారం రూ.1250 కోట్లు కావాలని ప్రాధమిక అంచనా వేయగా 55 వేల ఎకరాలకు నీరందించాలనే లక్ష్యాన్ని 24,900 ఎకరాలకు తొలి దశలో నిరందించాలనే లక్ష్యంతో రూ. 340.26 కోట్లతో నిర్మాణ పనులు ప్రారంభించాలని జగన్ ప్రభుత్వం సంకల్పించింది. శంకుస్థాపన అయితే చేశారు తప్ప చిల్లిగవ్వ కూడా నిధులు మంజూరు చేయలేదు.

**బోర్లకు రూ.కోట్ల వ్యయం..**

నాగార్జున సాగర్ ప్రాజెక్టు నిర్మాణంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల పరిధిలో 18 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరందుతుంది. ఐతే దీని సమీప ప్రాంతాల్లో ఆశించిన వర్షపాతం ఉండదని అప్పట్లో నిపుణులు తేల్చి చెప్పారు. దీనిని అధిగమించేందుకు ప్రాజెక్టు ఎగువ ఎత్తిపోతల పథకాల ఏర్పాటే శరణ్యమని ఖోస్లా కమిటీ నివేదిక కూడా ఇచ్చింది. దీని ఆధారంగా వరికపూడిశెల అనివార్యమని గుర్తించినా నిర్లక్ష్యం చేశారనేది రైతుల ఆరోపణ. ఫలితంగా 800-1000 అడుగుల లోతుకు బోర్లు వేసినా భూగర్భజలాలు బయటకు రాని పరిస్థితి నెలకొంది. ఒక్క పుల్లలచెరువు మండలంలోనే గత అయిదేళ్ళలో ఇందుకు రూ.100 కోట్ల వరకు వెచ్చింది ఉంటారని అంచనా.

**కరువుకు సరైన పరిష్కారం**
**వెంకటేశ్వర్లు, పుల్లలచెరువు**

పుల్లలచెరువు మండలంలో సాగునీటి సమస్య ఎలా ఉన్నా గుక్కెడు తాగునీరు దొరక్క ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వరికపూడిశెల ప్రాజెక్టును నిర్మిస్తే మండలంలో తాగునీటితో పాటు చెరువు ఆయకట్టు భూములకు సాగునీరు అందుతుంది. కరువుకు సరైన పరిష్కారం దొరుకుతుంది.

**ప్రాజెక్టును వెంటనే నిర్మించాలి**
**ప్రసాద్, రైతు, పుల్లలచెరువు**

వరికపూడిశెల ప్రాజెక్టును ఎన్నికల హామీగా కాకుండా యుద్ధ ప్రాతిపకంగా నిర్మించాలి. టిడిపి అధికారంలోకి రాగానే వరికపూడిశెల ప్రాజెక్టును నిర్మిస్తామని టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు స్పష్టమైన హామీ ఇచ్చి ఉన్నారు.

---

# ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు

### ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణ

### మీడియా సమావేశంలో కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్, ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్



**(షణ్ముఖ వెలుగు బ్యూరో, ప్రకాశం, జూన్ 7)**

జిల్లాలో సాధారణ ఎన్నికలు - 2024 ప్రక్రియ ప్రశాంతంగా, శాంతియుతంగా, విజయవంతంగా పూర్తి చేసేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఏఎస్ దినేష్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ లోని స్పందన హాల్లో జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్, జిల్లా ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్‌తో కలసి పాత్రికేయుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. జిల్లాలో జరిగిన సార్వత్రిక ఎన్నికలను విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన ప్రజలు, ఎన్నికల అధికారులు, జిల్లా అధికారులు, మీడియా మిత్రులు, ఎన్నికల పరిశీలకులు, ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. మార్చి నెల 16వ తేదీన ఎన్నికల షెడ్యూల్ విడుదలైనప్పటి నుంచి జూన్ 4వ తేదీ కౌంటింగ్ ప్రక్రియ పూర్తి అయ్యేంత వరకు ఎన్నికల నిర్వహణలో వివిధ శాఖల అధికారుల సహాయ సహకారాలు, భాగస్వామ్యం మరువలేనిదన్నారు. కౌంటింగ్ ప్రక్రియ సజావుగా, ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించడంలో సహకరించిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు. అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకొని, సమిష్టి కృషితో ఎన్నికలను పారదర్శకంగా పూర్తి చేయడం జరిగిందన్నారు. జిల్లాలో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా ప్రశాంత వాతావరణంలో కౌంటింగ్ ప్రక్రియను నిర్వహించడం చాలా సంతోషకరమన్నారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అందరు అధికారులు, పోలీస్ అధికారులు సమన్వయంతో ఎన్నికల ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయడం జరిగిందన్నారు. జిల్లాలో స్వీప్ కార్యక్రమం ద్వారా ఓటు హక్కు అవగాహనా కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టడంతో జిల్లాలో 88.52 శాతం ఓటింగ్ ఉండదని నమోదు కావడం సంతోషకరమన్నారు. జిల్లాలో మొత్తం 2183 పోలింగ్ కేంద్రాల్లో (తరువాయి 4లో...)

---

# కార్యకర్తలకు అండగా ఉంటా

### వైసిపి ఇన్‌ఛార్జి దద్దాల




**(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జూన్ 7)**

పార్టీ కోసం అహర్నిశలు కృషి చేసిన ప్రతి కార్యకర్తకు ప్రతి నాయకుడికి అండగా ఉంటానని కనిగిరి వైసీపీ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. (తరువాయి 4లో...)

---

# మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని కలిసిన యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి



**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, జూన్ 7)**

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని శుక్రవారం తాడేపల్లిలోని ఆయన క్యాంపు కార్యాలయంలో యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిరువురి మధ్య పార్టీకి సంబంధించిన పలు విషయాలు చర్చించారు.

---

# రాష్ట్రాన్ని నాశనం చేసినోళ్లు గవర్నర్‌ను కలవడమా?

### రెడ్లకు ఉన్న పేరును రోత పుట్టించిన జగన్మోహన్‌రెడ్డి

### దాడులను ప్రోత్సహించడం టీడీపీ చరిత్రలోనే లేదు

### మా దృష్టంతా వైసీపీ పాలనలో సర్వనాశనమైపోయిన రాష్ట్రాన్ని గాడిలో పెట్టడంపైనే

### విజయవాడలో మీడియాతో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

### ఎన్నికల ఫలితాలు వచ్చాక జగన్మోహన్‌రెడ్డి మాటల తీరు చూస్తుంటే ఆశ్చర్యమేస్తోంది

**(షణ్ముఖ వెలుగు, విజయవాడ, జూన్ 7)**

రాష్ట్రాన్ని నాశనం చేసినోళ్లు గవర్నర్‌ను కలవడమా..?ఎన్నికల ఫలితాలు వచ్చాక జగన్మోహన్ రెడ్డి మాటల తీరు చూస్తుంటే ఆశ్చర్యమేస్తోందని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్ర మోహన్‌రెడ్డి అన్నారు. విజయవాడలో జరిగిన మీడియా సమా వేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రం నాశనమై పోతోందంట, తెలుగుదేశం పార్టీ వాళ్లు దాడులు చేస్తున్నారంటా అని విడ్డూరంగా ఉందన్నారు. ప్రజావేదిక కూల్చివేతతో మొదలుపెట్టి రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిందే జగన్మోహన్‌రెడ్డి కాదా అని సోమిరెడ్డి ప్రశ్నించారు. (తరువాయి 4లో...)



---

# మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని కలిసిన కుందూరు సోదరులు



**(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు రూరల్, జూన్ 7)**

వైయస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డిని ఎన్నికల ఫలితాల అనంతరం శుక్రవారం తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో మార్కాపురం మాజీ ఎమ్మెల్యే, గిద్దలూరు నియోజకవర్గ వైసీపీ ఇన్‌ఛార్జి కుందూరు నాగార్జునరెడ్డి ఆయన సోదరుడు కుందూరు కృష్ణమోహన్‌రెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పోలింగ్ సరళి, ఇతరత్రా విషయాల పై జగన్మోహన్‌రెడ్డి వారితో చర్చించారు. నాయకులు, కార్యకర్తలకు అండగా ఉండాలని జగన్మోహన్‌రెడ్డి వారికి సూచించారు.

# రాష్ట్రాన్ని నాశనం చేసినోళ్లు గవర్నర్‌ను కలవడమా?

అన్నపూర్ణ లాంటి ఆంధ్రప్రదేశ్‌ను విధ్వంసాలతో అరాచక ఆంధ్రప్రదేశ్‌గా మార్చేశారన్నారు. కీలక శాఖలను మూత వేయడంతో పాటు వ్యవస్థలను సైతం నాశనం చేసేశారని ఆరోపించారు. అంతా చేసి ఇప్పుడు మళ్లీ బీద ఏడుపులు ఏడుస్తుండటం విడ్డూరంగా ఉందన్నారు. వైనాట్ 175 అని జగన్మోహన్‌రెడ్డి బీరాలు పలుకుతుంటే ప్రజలు మాత్రం వైనాట్ 164 అంటూ మా కూటమిని గెలిపించి ఆయనకు బుద్ధి చెప్పారన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పేందుకు గవర్నర్ దగ్గరకు మేము వెళ్లాల్సిన సమయంలో వైసీపీ నేతలను పంపడం జగన్మోహన్ రెడ్డి రివర్స్ విధానంలో భాగమేమోనన్నారు. మొన్నటి వరకు రాష్ట్రాన్ని సర్వనాశం చేసిన బ్యాచ్ గవర్నర్‌ను కలవడమేంటి? కాపాడమని కోరడమేంటి అన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో ఎందరో అమాయకులను నరికి నరికి ఉసురు తీసేశారన్నారు. మాస్క్ అడిగిన వైద్యుడు సుధాకర్, డ్రైవర్ సుబ్రహ్మణ్యం, ఉదయగిరి నారాయణ, దుగ్గిరాల కరుణాకర్..ఇలా మందిని బలితీసుకున్నారో...లెక్కేలేదు. ఎంత మంది ఆస్తులను నాశనం చేశారో..అంతే లేదన్నారు. పిన్నెల్లి రామకృష్ణారెడ్డి చేసిన అరాచకాలు, దారుణాలు జగన్మోహన్ రెడ్డికి కనిపించలేదా అన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకత్వం చరిత్రలో ఎప్పుడూ దాడులను ప్రోత్సహించలేదు, ప్రోత్సహించదు కూడా అన్నారు. వైసీపీ పాలనలో ఆ నలుగురు రెడ్లు మంత్రులు, సలహాదారులుగా దోచుకుతినడమే పనిగా పెట్టుకుని రెడ్లకున్న గౌరవాన్ని పోగొట్టారన్నారు. ఉండే రెడ్లు చాలక ఇప్పుడు పద్మనాభరెడ్డి అంటూ మరో పెద్దమనిషి వారికి తోడయ్యారన్నారు. ప్రజలు మమ్మల్ని భారీ మెజార్టీ ఇచ్చి గెలిపించారన్నారు. వారి నమ్మకాలను నిలబెడుతూ జగన్మోహన్ రెడ్డి నాశనం చేసిన రాష్ట్రాన్ని ఎలా గాడిపెట్టాలో చూస్తున్నామన్నారు. ఆర్థికంగా రాష్ట్రం కుదేలైపోయింది. నరేంద్ర మోదీ సహకారంతో దానిని ఎలా చక్కదిద్దాలో ఆలోచిస్తున్నామన్నారు. 151 సీట్లతో గెలిచిన రాజశేఖర్ రెడ్డి కుమారుడు, యువకుడైన జగన్మోహన్ రెడ్డి ఎంతోకొంత ప్రజలకు మంచి చేస్తాడనుకున్నాం, కానీ ఇంత రోత పుట్టించి, ఆ రెండు అక్షరాలను భ్రష్టు పట్టిస్తాడని ఊహించలేదన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో మా తాతలు వారసత్వంగా ఇచ్చిన పొలాల పాసు పుస్తకాలపై ఆయన ఫొటో లేందో, మా భూముల్లో వాళ్ల పేరుతో హద్దు రాళ్లు ఏమిటోనని సోమిరెడ్డి ఎద్దేవా చేశారు. అధికారం వస్తుంటుంది.. పోతుంటుంది...కానీ రాష్ట్రాన్ని ఇంతగా భ్రష్టు పుట్టించిన రెడ్డి మరొకరు లేరని విమర్శించారు.

# కార్యకర్తలకు అండగా ఉంటా

కనిగిరి వైయస్సార్సీపి పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటుచేసిన కార్యకర్తలు నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎవ్వరు అధైర్య పడొద్దని అందరికి అండగా ఉంటూ కార్యకర్తలను కాపాడుకుంటానన్నారు. వైసీపీకి ఓటు వేసిన 92,441 వేల మంది ప్రజలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. మన వైసీపీ పార్టీ ప్రతిపక్షంలో నుంచే పుట్టిందని, మనకు ప్రతిపక్షం కొత్త ఏమి కాదని అన్నారు. ప్రజల కోసం వైసీపీ ఎప్పుడు అండగా ఉంటుందన్నారు. పేదల పక్షాన నిరంతర పోరాటం చేస్తుందని అన్నారు. రాబోవు ఐదేళ్లు కార్యకర్తలకు అందుబాటులో ఉండి కష్టపడి పని చేస్తానని అన్నారు. కనిగిరి ఎమ్మెల్యేగా విజయం సాధించిన ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి, ఎన్డీఏ కూటమికి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, జిల్లా పిడిసిసి బ్యాంకు చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి, మాజీ జెడ్పిటిసి తిరుపతిరెడ్డి, కనిగిరి జెడ్పిటిసి మడతల కస్తూరిరెడ్డి, ఆరు మండలాల వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# కందుల తనయుడు, తమ్ముడిని కలిసిన ఆర్యవైశ్యులు





**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జూన్ 7)**
మార్కాపురం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేగా ఘన విజయం సాధించిన కందుల నారాయణరెడ్డికి శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. ఈ సందర్భంగా కందుల తనయుడు విఘ్నేశ్‌రెడ్డిని, నారాయణరెడ్డి తమ్ముడు కందుల రామిరెడ్డిని మార్కాపురం పట్టణంలో వారి నివాసంలో పొదిలి పట్టణ ఆర్యవైశ్యులు మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సోమిశెట్టి చిరంజీవి, సామి రాజా, కారంశెట్టి కిషోర్, మేడా శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో చంద్రబాబుతో సమావేశమైన టీడీపీ ఎంపీలు



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 7)**
ఢిల్లీలో జరిగే ఎన్డీఏ మీటింగ్ సందర్భంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఇతర పార్లమెంట్ సభ్యులు శుక్రవారం సమావేశం అయ్యారు.

# ఆనంతో కురుగొండ్ల రామకృష్ణ మర్యాద పూర్వక భేటీ

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జూన్ 7)**
మాజీ మంత్రి, ఆత్మకూరు ఎమ్మెల్యే ఆనం రామనారాయణ రెడ్డితో వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. ఆనం నివాసంలో ఆనం రామనారాయణరెడ్డి వారిని సాదరంగా ఆహ్వానించారు.



# దామచర్లను కలిసిన క్లస్టర్ ఇన్‌చార్జిలు



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 7)**
ఒంగోలు నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యేగా ఎన్నికైన దామచర్ల జనార్ధన్ రావును ఒంగోలు నియోజక వర్గంలోని టిడిపి క్లస్టర్ ఇంచార్జిలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం దామచర్ల జనార్ధన్ మాట్లాడుతూ నా గెలుపుకు కృషి చేసిన ఒంగోలు నియోజకవర్గ టిడిపి నాయకులకు,కార్యకర్తలకు ప్రజలకి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కామేపల్లి శ్రీనివాసరావు, కొఠారి నాగేశ్వరరావు, ధర్మ, బండారు మదన్, కపిల్ భాష, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు






18,22,470మంది ఓటర్లు ఉండగా, మొత్తం 16,13,255మంది తమ ఓటు హక్కు వినియోగించుకోవడం జరిగిందన్నారు. మొత్తం 28,058 మంది పోస్టల్ బ్యాలెట్ ఓట్లు వినియోగించుకోగా, 23,365 ఓట్లు వ్యాలిడ్ కావడం జరిగిందనీ, 4,693ఓట్లు ఇన్ వ్యాలిడ్ అయినట్లు కలెక్టర్ వివరించారు. సి విజిల్ ద్వారా మొత్తం 1157 పిర్యాదులు రాగా 97శాతం మేర సరాసరి 28.47నిమిషాల కాలంలో సదరు ఫిర్యాదులను పరిష్కరించడం జరిగిందన్నారు. ఎన్నికల ప్రక్రియలో మొత్తం 7.22 కోట్ల రూపాయల విలువ గల వస్తువులను సీజ్ చేయడం జరిగిందన్నారు. ఈ సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు, జిల్లా యంత్రాంగం, రాజకీయపార్టీల ప్రతినిధులు అందించిన సహకారానికి కలెక్టర్ ఈ సందర్భంగా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్ మాట్లాడుతూ జిల్లాలో 2024 సార్వత్రిక ఎన్నికల పోల్లింగ్, కౌంటింగ్ ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు ఆస్కారం లేకుండా అన్ని శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో జిల్లా పోలీసు యంత్రాంగం సమర్ధవంతంగా పని చేసి విజయవంతంగా పూర్తి చేశారన్నారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినప్పటి నుండి ఓట్ల లెక్కింపు ముగిసే వరకు జిల్లా వ్యాప్తంగా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు, కౌంటింగ్ ప్రక్రియ పూర్తి అయ్యేంత వరకు పోలీస్ శాఖలో ఉన్న హెూంగార్డు నుండి ఎస్పీ స్థాయి వరకు ప్రతి ఒక్కరు నిష్పక్షపాతంగా, నిబద్ధతతో, సమర్ధవంతంగా విధులు నిర్వహించారన్నారు. పోలింగ్, కౌంటింగ్ ప్రశాంతంగా జరిగేలా సహకరించిన అన్ని వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, ప్రతినిధులు, మీడియా వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పాత్రికేయులు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ను శాలువతో సన్మానించడం జరిగింది. ఈ పాత్రికేయుల సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఆర్ శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీల బృందంతో కలిసి ఢిల్లీ చేరుకున్న వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జూన్ 7)**
నూతనంగా ఎన్నికైన టీడీపీ ఎంపీలు పార్టీ అధినేత, కాబోయే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో కలసి ఢిల్లీ చేరుకున్నారు. నెల్లూరు ఎంపీగా ఘన విజయం సాధించిన వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కూడా చంద్రబాబు నాయుడుతో కలసి ఢిల్లీలో ఉన్నారు. శుక్రవారం జరిగిన ఎన్‌డీఏ కూటమి నేతల సమావేశంలో వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పాల్గొననున్నారు.

# చిరువ్యాపారులకు సిటీ ఎమ్మెల్యే నారాయణ చేయూత

**18 మంది చిరువ్యాపారులకు తోపుడు బండ్లు అందజేత**
**ఎన్నికల ప్రచారంలో భాగంగా క్షేత్రస్థాయిలో ప్రజల కష్టాలను చూశా**
**ప్రజల జీవనోపాధులు మెరుగుపరచడంతో పాటు నెల్లూరు అభివృద్ధే లక్ష్యం**
**గతంలో ఆదరణ ప్రోగ్రాం ద్వారా స్కిల్ డెవలప్‌మెంట్స్ మెరుగు**
**వైసీపీ మూసేసిన పథకాలన్నింటినీ తిరిగి పునఃప్రారంభిస్తాం**
**నెల్లూరు నగర ఎమ్మెల్యే డాక్టర్ పొంగూరు నారాయణ**

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జూన్ 7)**
నిరుపేద ప్రజల జీవనోపాధులు మెరుగుపరచడంతో పాటు నెల్లూరు అభివృద్ధే లక్ష్యంగా ముందుకెళుతున్నట్లు నెల్లూరు నగర ఎమ్మెల్యే డాక్టర్ పొంగూరు నారాయణ తెలియజేశారు. నెల్లూరు గోమతినగర్ నారాయణ క్యాంప్ కార్యాలయంలో 18 మంది చిరువ్యాపారులకు టీడీపీ శ్రేణులతో కలిసి ఆయన తోపుడుబండ్లను పంపిణీ చేశారు. కార్యాలయం వద్దకు వచ్చిన చిరువ్యాపారులను పేరుపేరున నారాయణ పలకరిస్తూ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్‌లో కూడా అన్నీ విధాలా ఆదుకునేలా తెలుగుదేశం ప్రభుత్వం ముందుంటుందని హామీ ఇచ్చారు. దీంతో డాక్టర్ పొంగూరు నారాయణకు చిరువ్యాపారులు చేతులెత్తి నమస్కరించి ఆనందభాష్పాలు చిందిస్తూ సంతోషం వ్యక్తం చేశారు. తమకు ఇంతటి సహాయం అందజేసిన నారాయణకు వారంతా ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా సిటీ ఎమ్మెల్యే డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో తమ మీద, పార్టీ మీద నమ్మకంతో అత్యధిక మెజార్టీ అందించిన ప్రజల రుణం తీర్చుకునేవిధంగా తన విధివిధానం ఉంటుందన్నారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా పని చేయడమే పార్టీ సిద్ధాంతమని, తన ధ్యేయమని నారాయణ చెప్పారు. ఎన్నికల ప్రచార సమయంలో తాను పర్యటన చేపట్టిన సమయంలో ప్రజల సమస్యలను దగ్గర నుంచి చూశానన్నారు. వారి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గెలిచిన మరుక్షణం నుంచే ముందడుగు వేస్తున్నట్లు తెలియజేశారు. నెల్లూరు నగర నియోజకవర్గ పరిధిలో 94 వేల నివాసాలు ఉండగా దాదాపు 80 వేల ఇళ్లను స్వయంగా పరిశీలించానని చెప్పారు. ఈ సమయంలో కొందరు చిరువ్యాపారులు తమ బాధలను తెలియజేస్తూ... తోపుడుబండ్ల మీద ఆధారపడి బతికే తాము అధిక వ్యయానికి బండ్లు తీసుకుంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు బండ్లు ఇస్తే కొంతమేర ఆదారంగా ఉంటాయని, వారి జీవనోపాధి కోసం తోపుడుబండ్లు అడిగారన్నారు. వారి కోరిక మేరకు ప్రస్తుతం 18 తోపుడుబండ్లను చిరువ్యాపారులకు అందజేసి వారి జీవనోపాధులు మెరుగుపడేలా ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు. ఎన్నికల కోడ్‌కు ముందుకు



150 తోపుడుబండ్లు ఇచ్చామని, అనంతరం మరో 200 బండ్లు అడిగారన్నారు. చిరువ్యాపారుల జీవనోపాధులు సరిచేసేవిధంగా తమ సొంత నిధులతో వీలైనంతవరకు సహాయ,సహకారాలు అందజేస్తామని తెలిపారు. గతంలో ఆధరణ ప్రోగ్రాం ద్వారా చేయూత అందించడం జరిగిందని... అయితే వైసీపీ ప్రభుత్వం అలాంటి వాటినన్నింటినీ క్లోజ్ చేసిందని మండిపడ్డారు. త్వరలో ప్రజోపకర పథకాలన్నింటిని తిరిగి పునఃప్రారంభిస్తామని సిటీ ఎమ్మెల్యే డాక్టర్ పొంగూరు నారాయణ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు ధర్మవరం సుబ్బారావు, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ తాళ్లపాక అనురాధ, మాజీ జెడ్పీటీసీ విజేతరెడ్డి, నగర అధ్యక్షుడు మామిడాల మధు, టీడీపీ ముఖ్యనేతలు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవారికి మేల్ చాట్ వస్త్రాల సమర్పణ



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 7)**
ఒంగోలుకు చెందిన బాపట్ల శ్రీనివాసరావు, లక్ష్మి దంపతులు శుక్రవారం కుర్తాళం శ్రీ సిద్దేశ్వరీ పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి మేల్ చాట్ వస్త్రాలు సమర్పించారు. మేల్ చాట్ వస్త్రాలను సమర్పించిన బాపట్ల శ్రీనివాసరావు దంపతులకు ఆలయ అర్చకులు వేద పండితులు వేద ఆశీర్వచనం అందజేశారు. శ్రీవారికి మేల్ చాట్ వస్త్రాలను సమర్పించిన బాపట్ల శ్రీనివాసరావు దంపతులను శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, ఆర్జిత సేవల ధర్మకర్త ఆలూరు జ్వాలా రామారావు, కార్య నిర్వహణ ధర్మకర్త సీవీ రామకృష్ణారావు, ధర్మకర్తలు ఆలూరు వెంకటేశ్వరరావు, ఆలూరు లక్ష్మీ కుమారి అభినందించారు. శుక్రవారం శ్రీవారికి నిర్వహించే ప్రత్యేక అభిషేకాన్ని తిలకించేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయానికి విచ్చేసారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు శ్రీవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# మూడోసారి మోడీ ప్రధానమంత్రిగా ఎన్నిక కావడం భారత ప్రజల అదృష్టం



**(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జూన్ 7)**
ఎన్డీఏ కూటమి కన్వీనర్‌గా ఎన్నికైన ప్రధాని నరేంద్ర మోడీకి బిజెపి కనిగిరి నియోజకవర్గ ముఖ్య నాయకులు కేక్ కట్ చేసి బాణసంచా కాల్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బిజెపి ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి నరాల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలో అత్యంత ప్రజాదరణ కలిగిన నాయకుడు నరేంద్ర మోడీ అని, మూడోసారి ప్రధానమంత్రిగా ఎన్నిక కావడం భారత ప్రజల అదృష్టమని అన్నారు. కనిగిరి నియోజకవర్గం ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యేలుగా ఎన్నికైన ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేస్తూ భవిష్యత్తులో కనిగిరికి రైల్వే మార్గం, త్రిబుల్ ఐటీ, నిమ్జ్, రహదారులు వంటివి అభివృద్ధి చేసి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కో- కన్వీనర్ తిప్పలూరు శ్రీనివాసులు, జిల్లా ఉపాధ్యక్షులు ముక్కు వెంకట్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి వడ్డీపాటి వెంకటేష్, జిల్లా ఆర్టిఐ సెల్ కన్వీనర్ నరసింహులు, బిజెపి నాయకులు ఓలేటి రాధాకృష్ణమూర్తి, మస్తానయ్య, మునగా మాలకొండయ్య, కొలిపర్తి మోహన్, కేశవ ఈశ్వరయ్య, నవీన్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఉద్యోగరీత్యా తమకు బదిలీలు సహజం





**(షణ్ముఖ వెలుగు, ఆత్మకూరు, జూన్ 7)**
ఆదురుపల్లి కెనరా బ్యాంక్ మేనేజర్ ఆత్మకూరు సాహస్ బాబు, తమిళనాడులోని హొసురుకు బదిలీ కావడంతో బ్రాంచ్ స్టాఫ్, ఖాతాదారులు కలిసి మేనేజర్‌ను సన్మానించారు. మేనేజర్ సహస్ బాబు మాట్లాడుతూ తాను ఆదురుపల్లి బ్రాంచ్‌కి వచ్చి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా బదిలీ కావడం ఒకింత బాధ కలిగినప్పటికీ ఉద్యోగరీత్యా తమకు బదిలీలు సహజమని, ఈ రెండేళ్లు తనకు సహకరించిన ఖాతాదారులకు, గ్రామస్తులకు, ధన్యవాదాలు తెలిపారు.

# విత్తన షాపులను తనిఖీ చేసిన ఏవో బాలాజీ నాయక్




**(షణ్ముఖ వెలుగు, పెద్ద దోర్నాల, జూన్ 7)**
మండలంలోని విత్తనాల షాపులను అంతర్గత తనిఖీలో భాగంగా, తనిఖీ అధికారి కె బాలాజీ నాయక్, దర్శి సహాయ వ్యవసాయ సంచాలకులు మండలంలోని న్యూ చెన్నారెడ్డి సీడ్స్, మీనాక్షి ట్రేడర్స్, శ్రీ గురు సాయి ట్రేడర్స్, శ్రీ గోవర్ధిని ఏజెన్సీస్, మన గ్రోమోర్ సెంటర్‌లో తనిఖీ చేశారు. అనుమతి లేని విత్తనాలను గ్రోమోర్ షాపు నందు రూ.51840ల విలువైన పత్తి విత్తనాలను అమ్మకాలు నిలుపుదల చేశారు. మండలంలోని నవతా ట్రాన్స్పోర్ట్‌ని కూడా తనిఖీ చేసి గత నెల రోజుల నుంచి ఏ షాప్ లకు విత్తనాలు వచ్చినాయి, ఎక్కడ నుంచి వచ్చింది రిపోర్ట్ తీసుకుని ఇన్వాయిస్, పామ్‌సిలు వెరిఫై చేశారన్నారు. షాప్ యజమానులకు, రైతులకు బిల్స్, అనుమతులు ఉన్న కంపెనీల విత్తనాలను మాత్రమే కొనుగోలు చేసి రైతులకు అమ్మకాలు జరపాలని షాప్ యజమానులకు చెప్పారు. కార్యక్రమంలో స్థానిక మండల వ్యవసాయ అధికారి డి జవహర్‌లాల్ నాయక్, అధికారులు పాల్గొన్నారు.




# ఆత్మకూరును ఆనం అభివృద్ధి చేశారు

**మాజీ ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి, వారి కుటుంబం జిల్లాను ఎంతో మోసం చేసింది**

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జూన్ 7)**
ఆనం రామనారాయణరెడ్డి ఆత్మకూరు శాసనసభ్యుడుగా ఎన్నికైన సందర్భంగా ఆత్మకూర్ బిఎస్సార్ సెంటర్లోని విజయోత్సవ సంబరాల్లో 20 వార్డు కౌన్సిలర్ సురా భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మకూరుని అభివృద్ధి పథంలో నడిపించిన ఆనం రామనారాయణ రెడ్డి ఆత్మకూరును ఎంతో అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. అదేవిధంగా మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి, వారి కుటుంబం ఈ జిల్లాకి ఎంతో మోసం చేసిందని, అదేవిధంగా కార్యకర్తలను, నాయకులను కూలీలలాగా చూసే వాళ్ళు . ఓటర్లంటే తన కాళ్ళ కింద చెప్పులాగా చూసే వాళ్లన్నారు. అందుకే ఆత్మకూరు ప్రజలు తరిమికొట్టారని ఆత్మకూరుకు పట్టిన పీడ విరుగుడైందని ఎద్దేవా చేశారు. వాస్తవానికి ఆయన పేరు విక్రమ్ కానీ చేసేదంతా అక్రమన్నారు. ఆయన చుట్టూ ఉండే కోటరి ఎన్నో భూదందాలు ,సెటిల్మెంట్లు, కబ్జాలు చేస్తూ ఉన్న నిమ్మకు నీరత్తున్నట్టు ఉండేవాడన్నారు. ఆత్మకూరు ప్రజలు ఆయన తీరుని గమనించి ఓటు అనే ఆయుధంతో ప్రజలు తమదైన శైలిలో బుద్ధి చెప్పారన్నారు. తమ్ముడు విక్రం ఇకనైనా మీ వ్యవహార శైలి మార్చుకుని రాజకీయం చేసుకోండి లేదా ప్రజలు నాయకులు, కార్యకర్తలు మిమ్మల్ని ఇదే విధంగా ప్రతి ఎలక్షన్స్‌లో ఘోరంగా ఓడిస్తారు నిజాన్ని అబద్ధం చేయాలనుకుంటే ఇలానే ఉంటుంది తమ్ముడు విక్రం అని హితోపదేశం చేశారు.

# బాబా మందిరం నందు టిడిపి నేతల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జూన్ 7)**
షిరిడి సాయిబాబా మందిరం రథం రోడ్ పొదిలి నందు అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా, మార్కాపురం ఎమ్మెల్యేగా కందుల నారాయణరెడ్డి ప్రమాణ స్వీకారం చేయబోతున్న సందర్భంగా పట్టణంలోని షిరిడి సాయిబాబా మందిరంలో పట్టణంలోని పలువురు టీడీపీ నేతలు అన్నదానం నిర్వహించారు.



# ఓటర్లను తూలనాడటం జగన్‌కు తగదు




## వైసీపీ ఓటమికి జగన్ నిరంకుశ పాలనే కారణం
## ఎస్సీ, ఎస్టీ, బీసీల మద్దతు కోల్పోయినందునే జగన్‌కు చారిత్రాత్మక పరాభవం
## దళిత నేత నీలం నాగేంద్ర

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 7)**

ఎస్సీ, ఎస్టీ, బీసీల మద్దతు కోల్పోయినందునే వైయస్ జగన్మోహన్ రెడ్డి దారుణమైన ఓటమిని, పరాభవాన్ని మూటగట్టుకున్నారని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు అన్నారు. శుక్రవారం ఒంగోలులోని తన కార్యాలయంలో జరిగిన సమావేశంలో నాగేంద్ర మాట్లాడుతూ వైసీపీ ఓటమికి వైయస్ జగన్మోహన్ రెడ్డి నిరంకుశ పాలనే కారణమన్నారు. మైకుల ముందు నా ఎస్సీ, నా ఎస్టీ ,నా బిసి ,నా మైనారిటీ అని మాట్లాడే జగన్ మనసులో ఎస్సీ, ఎస్టీ , బీసీ, మైనారిటీలకు స్థానం లేదన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రుల్లో జగన్ను మించిన నియంత లేడన్నారు. వై నాట్ 175 డిమాండ్ వైయస్ జగన్ భూస్వామ్య పెత్తందారి మనస్తత్వానికి నిదర్శనమన్నారు. పేదలకు - పెత్తందారులకు మధ్య జరిగే యుద్ధంలో పేదల పక్షాన పోరాడుతున్నానని చెప్పిన జగనే అసలైన పెత్తందారని ప్రజలు గుర్తించారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ఎమ్మెల్యేలు ఎంపీలు మంత్రులకు ఉత్సవ విగ్రహాలకు ఉన్న విలువ కూడా లేదన్నారు. సొంతంగా నిర్ణయం తీసుకునే అధికారం కూడా లేదన్నారు. ఆఖరికి జగన్ను కలిసే అవకాశం కూడా వీరికి లేదన్నారు. దళిత హెూం మంత్రిని ఉప ముఖ్యమంత్రిని డమ్మీలుగా మార్చారన్నారు. అధికారం మొత్తం ధనంజయ రెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి , విజయసాయిరెడ్డి చుట్టూ తిరిగిందన్నారు. జగన్ వద్ద గౌరవం తీసుకునే అవకాశం కూడా లేని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అభ్యర్థులను ప్రజలు ఓడించారన్నారు. ఎస్సీలు 29 సీట్లలో పోటీ చేస్తే, కేవలం రెండు సీట్లలో (ఎర్రగొండపాలెం, బద్వేల్) వైసీపీ అభ్యర్థులు గెలిచారన్నారు.. ఎస్టీలు ఏడు స్థానాలలో పోటీ చేస్తే రెండు స్థానాల్లో (అరకు వ్యాలీ, పాడేరు) విజయం సాధించారన్నారు. 41 సీట్లలో 10 కులాలకు చెందిన బీసీలను పోటీ చేయిస్తే, కేవలం ఒక్క సీటులో (ఆలూరు) మాత్రమే గెలిచారన్నారు. ముస్లిం మైనారిటీలు 7 స్థానాల్లో పోటీ చేస్తే ఒక్కచోట కూడా గెలవలేదన్నారు. 48 స్థానాల్లో రెడ్లు పోటీ చేస్తే కేవలం 6 చోట్ల మాత్రమే రెడ్లు గెలిచారన్నారు. ఆంధ్ర రాష్ట్రంలోని ప్రజలు వైయస్ జగన్ను చూసి మాత్రమే ఓట్లు వేశారని, ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థుల్ని చూసి కాదన్నారు. జగన్ అధికారంలోకి వచ్చాక నియంతృత్వం రాజ్యమేలిందని, ప్రజలకు మాట్లాడే స్వేచ్ఛ లేకుండా పోయిందన్నారు. ఇందిరాగాంధీ నాటి ఎమర్జెన్సీలో కన్నా, జగన్ పాలనలోనే ప్రజలు వెయ్యి రెట్లు ఎక్కువగా బాధించబడ్డారన్నారు. తన నియంతృత్వ ధోరణి వల్లే జగన్ ఓడిపోయారని, తన ఓటమికి ప్రజల్ని బాధ్యులను చేస్తూ, జగన్ ప్రజల్ని తూలనాడటం తగదన్నారు.

సంక్షేమం పేరుతో జగన్ ప్రజలకు పంచిన డబ్బు, ప్రజల పన్నుల నుంచి, ప్రభుత్వ ఆస్తులను తనఖాపెట్టి తీసుకు వచ్చిన అప్పుల నుంచి తీసుకువచ్చిందేనన్నారు. ఎలాంటి విపత్కర పరిస్థితుల్లో తన జేబులోంచి ఒక్క రూపాయి కూడా తీసి, బాధితులకు గాని, ప్రజలకు గాని, ఆఖరికి తన పార్టీ కార్యకర్తలకు గాని ఇచ్చిన చరిత్ర వైయస్ జగన్మోహన్‌రెడ్డికి లేదన్నారు.

---

# 11న పర్సా శతజయంతి సభను జయప్రదం చేయండి

### సీఐటీయూ ప్రకాశం జిల్లా కమిటీ



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 7)**

సిఐటియు సమావేశం ఒంగోలు సిఐటియు ఆఫీసులో కాలం సుబ్బారావు అధ్యక్షతన జరిగింది. సిఐటియు ప్రారంభ అధ్యక్షుడు శతజయంతి సంధర్భంగా సిఐటియు ఆఫీసులో 11వ తేదీ సాయంత్రం 5 గంటలకు జరుగుతుందని తెలపారు. ఈ సభకు సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు పాల్గొంటున్నారు. ఈ సభను జయప్రదం చేయాలని ఉద్యోగులను, కార్మికులను కోరారు. అనంతరం పర్సా జీవిత చరిత్ర - నేను నా ప్రజా జీవితం పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి గంటెనపల్లి శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు జీవీ కొండారెడ్డి, టి.మహేష్, తంబి శ్రీనివాసులు, బంకా సుబ్బారావు ,ఉబ్బా ఆదిలక్ష్మి, జి శేషయ్య, సిహెచ్ రాంబాబు, కొర్నెపాటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీతో కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి భేటీ



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జూన్ 7)**

నెల్లూరు జిల్లా ఎస్పీ ఆరిఫ్ హఫీజ్‌తో టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి శుక్రవారం మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. ఎస్పీ కార్యాలయంలో ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేశారు. పలు విషయాలను వారు మాట్లాడుకున్నారు. కార్యక్రమంలో టిడిపి నేతలు దాట్ల చక్రవర్ధన్‌రెడ్డి, మదన్ కుమార్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, అరవ శీను, శివయ్య నాయుడు, తదితరులు పాల్గొన్నారు.



---

# గ్రామ పంచాయతీలో ఉద్యోగ నిర్వహణ నరక ప్రాయం

### తారతమ్యం లేదు మనుగడే ప్రశ్నార్థకం
### సిబ్బంది జీతాలు కటింగ్‌తో బతికేదెట్లా అంటే కార్యదర్శి అనే గౌరవం లేదు
### ఇక్కడ ఉద్యోగం చేయడం కన్నా చావడమే మేలు
### ప్రజా అవసరాలు పట్టవు నిధులు ఇవ్వరు
### సాధారణ విచారణలో పంచాయితీ కార్యదర్శి, ప్రజలు సమస్యలపై ఏకరువు
### 15వ ఆర్థిక సంఘం నిధులతో ప్రాధాన్యత గల సమస్యల పరిష్కారం కోసం చర్యలు చేపట్టాలని డీఎల్‌పీవో ఆదేశం



**(షణ్ముఖ వెలుగు, సింగరాయకొండ, జూన్ 7)**

గ్రామీణ అభివృద్ధికి చర్యలు చేపట్టాల్సిన సోమ రాజు పల్లి గ్రామ పంచాయితీలో కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టడం అవమానకరంగా ఉండడం సర్పంచ్ కుమారుడు (గ్రామ పంచాయితీ కార్యకలాపాల పర్యవేక్షకుడు) చర్యలు చచ్చి పోదాం అనిపించే పరిస్థితికి దారితీసిందని గ్రామ పంచాయితీ కార్యదర్శి లోవిండ్ శ్రీనివాసరావు విచారణ అధికారి డీఎల్‌పీవో పద్మ ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం సాధారణ పరిశీలనలో భాగంగా ఆమె సోమరాజు పల్లి గ్రామ పంచాయితీ కార్యాలయం, గ్రామ సచివాలయంలో సాధారణ విచారణ చేపట్టారు. ఈ విచారణకు గ్రామ పంచాయితీకి నర్రావారిపాలెం, సోమరాజు పల్లి, మజరా నివాస ప్రాంతాలకు చెందిన ప్రజలు గ్రామ పంచాయితీలో ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై పలు ఆరోపణలు చేశారు. ప్రధానంగా గ్రామ పంచాయితీ పరిధిలో ప్రజలకు ప్రాధాన్యత గల రక్షిత మంచినీరు, మురుగు కాలువలు, పారిశుధ్యం, వీధి దీపాలు, తాగునీటి సరఫరా పైప్‌లైన్‌లో మరమ్మత్తులు ఇతర సమస్యల పరిష్కారం గురించి గ్రామ పంచాయితీ పాలక వర్గం పట్టించుకోవడం లేదని గాలికి వదిలేశారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యల పరిష్కారం గురించి ఆలోచన చేయక పోగా పారిశుధ్య కార్మికులకు జీతాలివ్వకుండా వేధింపులకు గురి చేస్తూ సమస్యల పరిష్కారం గాలికి వదిలి వేశారన్నారు. వయసు, ఉద్యోగ నిర్వహణని పట్టించు కోకుండా సర్పంచ్ కుమారుడు అవమానకరంగా వ్యవహరిస్తూ వేధిస్తున్నారని పంచాయితీ కార్యదర్శి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రజలు దృష్టికి తెచ్చిన సమస్యలలో అత్యవసరమైన వాటిని పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గ్రామ పంచాయతీలో ప్రజా అవసరాలు పారిశుధ్యం, విద్యుత్, తాగునీటి సరఫరా, మురుగు నీటి పారుదల సౌకర్యం, వంటి సమస్యల పరిష్కారానికి 15వ ఆర్థిక సంఘం నిధులతో చర్యలు చేపట్టాలని డీఎల్‌పీవో గ్రామ పంచాయితీ అధికారిని ఆదేశించారు.



---

# నెల్లూరు నగర మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌తో కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి భేటీ



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జూన్ 7)**

నెల్లూరు నగర మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వికాస్ మర్మత్‌తో టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి శుక్రవారం మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. కమిషనర్ కార్యాలయంలో ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేశారు. పలు విషయాలపై వారు చర్చించుకున్నారు.

# ఆనంను కలిసి శుభాకాంక్షలు తెలిపిన తూర్పుకంభంపాడు నాయకులు



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జూన్ 7)**

ఆత్మకూరు నియోజవర్గ తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులుగా నూతనంగా ఎన్నికైన మాజీ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని శుక్రవారం మండలంలోని తూర్పుకంభంపాడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీపీ అన్నలూరు శ్రీనివాసులు నాయుడు, కొమ్మి రమేష్ నాయుడులు నెల్లూరులోని వారి స్వగృహంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆనం రామనారాయణ రెడ్డిని శాలువాలతో సన్మానించారు. ఎన్నికల్లో శాయశక్తులా కష్టపడినందుకు వారిని ఆయన అభినందించారు.

# అడ్మిషన్స్ 100 శాతం భర్తీ అయ్యేలా ప్రచారం నిర్వహించాలి

### మార్కాపురం ఏఎస్‌డబ్ల్యూవో, ఎన్‌వీ రమణ కుమారి



**(షణ్ముఖ వెలుగు, త్రిపురాంతకం, జూన్ 7)**

విద్యా దీవెన, వసతి దీవెన, హాస్టల్ అడ్మిషన్స్ పై ఏఎస్‌డబ్ల్యూవో మార్కాపురం వారి సమీక్ష ఈ నెల 7వ తేదీ శుక్రవారం త్రిపురాంతకం మండల ప్రజా పరిషత్ సమావేశ హాల్లో నిర్వహించారు. హాస్టల్ అడ్మిషన్స్, విద్యా దీవెన, వసతి దీవెనపై మండలంలోని హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్, వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్స్‌తో మార్కాపురం ఏఎస్‌డబ్ల్యూవో, ఎన్‌వీ రమణ కుమారి సమీక్ష నిర్వహించారు. 2024-25 విద్యా సంవత్సరం జూన్ 12 నుంచి మొదలవుతున్నందున మండలంలోని ఎస్సీ బాలుర, బాలికల వసతి గృహాలు అడ్మిషన్స్ 100 శాతం భర్తీ అయ్యేలా ప్రచారం నిర్వహించాలని, వసతి గృహాల్లో 3 తరగతి నుంచి 10 తరగతి వరకు ఎస్సీ 70, హెచ్‌సీ 12, బీసీ 9, ఎస్టీ 5, ఓసీ 4 నిష్పత్తిన వసతి గృహాల్లో ప్రవేశం కల్పిస్తునందున విద్యార్థులు చేరేలా ఎస్సీ, ఎస్టీ, బీసీ కాలనీలను సందర్శించాలని, విద్యా దీవెన, వసతి దీవెన దరఖాస్తులు పెండింగ్ లేకుండా వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్స్ చూడాలని ఆదేశించారు. కార్యక్రమంలో మండలం లో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్, వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు.

# పార్లమెంట్ ప్రాంగణంలో మహాత్మా గాంధీ, అంబేద్కర్, చత్రపతి శివాజీ విగ్రహాలను తొలగించడం ఎన్‌డీఏ కూటమికి తగదు

### మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాల్లో బిజెపి కూటమి వైఫల్యంతో దిక్కుమాలిన చర్యలకు పాల్పడుతున్న మోడీ

### తప్పుడు ఎగ్జిట్ పోల్స్‌తో చిన్న మదుపర్లకు 30 లక్షల కోట్ల రూపాయల నష్టం

### స్టాక్ మార్కెట్ల కుంభకోణానికి పాల్పడిన ప్రధాని మోడీ, అమిత్ షా జోడి

### కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ సైదా



(షణ్ముఖ వెలుగు, పొదిలి, జూన్ 7)

పార్లమెంట్ భవనం సుందరీకరణ పేరుతో జాతిపిత మహాత్మా గాంధీ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, చత్రపతి శివాజీ విగ్రహాలను పార్లమెంటు ప్రాంగణం నుంచి తొలగించడం దుర్మార్గమైన చర్యని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ సైదా అన్నారు. పాత పార్లమెంట్ భవనం,గ్రంథాలయం నడుమ ఉన్న లాన్ లో గిరిజన నేత బిర్సా ముండా, మహారాణా ప్రతాప్ తదితల విగ్రహాలు యథాస్థానంలో ఉన్నాయి వాటిని ఏమాత్రం కదపకుండా మహాత్మా గాంధీ, అంబేద్కర్, శివాజీ విగ్రహాలను తరలించడలో ఔచిత్యం ఏమిటో దేశ ప్రజలకు తెలియజేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుందని ఆయన అన్నారు. మహారాష్ట్ర ఓటర్లు బీజేపీని లోక్‌సభ ఎన్నికల్లో ఆదరించనందుకే పార్లమెంట్ ఆవరణలోని శివాజీ, అంబేద్కర్ విగ్రహాలను వాటి పూర్వ స్థానం నుంచి తరలించారని సైదా మండిపడ్డారు. అలాగే మహాత్మా గాంధీ జన్మస్థలమైన గుజరాత్‌లోను బీజేపీ క్లీన్‌స్వీప్ ఆశలు వమ్ము కావడంతో మా మహాత్ముని విగ్రహాన్ని సైతం తొలగించారని సైదా అన్నారు. ఈ దేశ ప్రజలు 400 ఎంపీ స్థానాలు భాజపాకు కట్టబెడితే రాజ్యాంగాన్ని మార్చకుండా ఉంటారా? అని ఆయన ప్రశ్నించారు. మోదీ, షా జోడి స్టాక్ మార్కెట్ కుంభకోణానికి పాల్పడ్డారు. ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర మంత్రి అమిత్ షా జోడి కలిసి స్టాక్ మార్కెట్ కుంభ కోణానికి పాల్పడ్డారని దానివల్ల చిన్న మదుపరులు దాదాపు 30 లక్షల కోట్లు నష్టపోవాల్సి వచ్చిందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ సైదా తీవ్రంగా విమర్శించారు. ఈ అంశంపై సంయుక్త పార్లమెంటరీ కమిటీ ( జేపీసీ )ద్వారా విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. తప్పుడు ఎగ్జిట్ పోల్స్ తర్వాత స్టాక్ మార్కెట్లు ఎగిసిపడి నాలుగో తేదీన ఓట్ల లెక్కింపు ప్రారంభం కాగానే స్టాక్ మార్కెట్లో కుప్పకూలాయని, ఇది దేశంలోనే అతిపెద్ద స్టాక్ మార్కెట్ కుంభకోణం అన్నారు. ఎన్నికలు జరుగుతున్న సమయంలో మోడీ, అమిత్ షా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్‌లు స్టాక్ మార్కెట్ పై వ్యాఖ్యానించారని, ఇది ఎవరిని ఉద్ధరించడం కోసం చేశారో దేశ ప్రజలకు చెప్పాలని, పెట్టుబడులపై ప్రజలకు మోడీ, అమిత్ షా ఎందుకు సలహా ఇచ్చారో దీనిపై సమగ్ర విచారణ జరపాలని సైదా డిమాండ్ చేశారు.

## మాలకొండ స్వామికి మొక్కులు చెల్లించుకున్న కొట్టాలు గ్రామస్తులు





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జూన్ 7)

రాష్ట్రంలో కూటమి(టిడిపి, జనసేన, బిజెపి),ఆత్మకూరులో కూటమి అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి విజయం సాధిస్తే 101 టెంకాయలు కొట్టి మొక్కు తీర్చుకుంటామని, కొట్టాలు గ్రామ టిడిపి నాయకులు అమ్మినేని వెంకటేశ్వర్లు నాయుడు, గ్రామస్తులు గ్రామంలో వెలసి ఉన్న మాలకొండ స్వామిని మొక్కుకున్నారు. నాలుగో తేదీ వెలువడిన ఫలితాల్లో రాష్ట్రంలో కూటమి అధికారంలోకి రావడం,ఆత్మకూరు నియోజకవర్గం ఎమ్మెల్యేగా ఆనం రామనారాయణ రెడ్డి విజయం సాధించిన సందర్భంగా కొట్టాలు గ్రామంలో వెలసి ఉన్న శ్రీ మాలకొండ స్వామికి తమ మొక్కుగా 101 టెంకాయలతో అమ్మినేని వెంకటేశ్వర్లు నాయుడు గారు మరియు గ్రామస్తులు తమ మొక్కులను చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మినేని వెంకటేశ్వర్లు నాయుడు మాట్లాడుతూ ఇది ఒక చారిత్రాత్మక విజయమని, రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబు నాయుడుతో సాధ్యమని, ప్రజలు నమ్మి ఇన్ని సీట్లు గెలిపించారని, ఆత్మకూరు నియోజకవర్గంలో గతంలో ఆనం రామనారాయణ రెడ్డి చేసిన అభివృద్ధి తప్ప ఇంకేమీ అభివృద్ధి జరగలేదని, ఆయన రాకతో ఆత్మకూరుకు పూర్వ వైభవం వస్తోందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## నెల్లూరు అభివృద్ధి నారాయణతోనే సాధ్యం

### డాక్టర్ పొంగూరు నారాయణను కలిసిన పలువురు ప్రముఖులు, అధికారులు







(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జూన్ 7)

2024 సార్వత్రిక ఎన్నికల్లో నెల్లూరు నగర నియోజకవర్గం నుంచి భారీ మెజార్టీతో ఎమ్మెల్యేగా విజయం సాధించిన మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణకు అభినందనలు వెల్లువ కొనసాగుతూనే ఉంది. శుక్రవారం పలువురు ప్రముఖులు, గెలుపొందిన ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, పలువురు అధికారులు, పలు పార్టీల శ్రేణులు మర్యాదపూర్వకంగా డాక్టర్ పొంగూరు నారాయణను కలిసి అభినందనలు తెలిపారు. పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. అమరావతి రాజధానితో పాటు నెల్లూరు నగరాభివృద్ధి డాక్టర్ నారాయణతోనే సాధ్యమవుతుందని వారు ధీమా వ్యక్తం చేశారు.

# కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డికి శుభాకాంక్షల వెల్లువ











(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జూన్ 7)

ఎన్నికల్లో ఘన విజయం సాధించి కోవూరు ఎమ్మెల్యేగా ఎన్నికైన వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డికి శుభాకాంక్షలు తెలియజేసేందుకు నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివస్తున్నారు. నెల్లూరులోని వీపీఆర్ నివాసానికి చేరుకుంటున్నారు. ఈ సందర్భంగా ప్రశాంతిరెడ్డికి పుష్పగుచ్ఛం, శాలువా ఇచ్చి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. భారీ సంఖ్యలో పార్టీ శ్రేణులు తరలివస్తుండటంతో వి.పి.ఆర్ నివాసం కిటకిటలాడుతోంది. టిడిపి నాయకులతో పాటు నియోజకవర్గ పరిధిలోని రెవెన్యూ, పోలీసు, ఇతర శాఖలకు సంబంధించిన అధికారులు కోవూరు నియోజకవర్గ ఎమ్మెల్యేగా అఖండ విజయం సాధించిన ప్రశాంతి రెడ్డిని మర్యాదపూర్వాకంగా కలిసి అభినందనలు తెలిపారు. ప్రశాంతిరెడ్డిని కలిసిన వారిలో ఆదిశంకర ఇంజినీరింగ్ కళాశాల ఛైర్మన్ వంకి పెంచలయ్య, తాళ్లపాక అనురాధా, జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ మందపాటి ప్రవీణ్ కుమార్ రెడ్డి, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ రవీంద్ర, కోవూరు నియోజకవర్గ ఎస్ఐలు, సీఐలు, ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# అలాంటి సినిమాలు చేస్తే గుర్తింపు రాదు విజయ్ సేతుపతి




మల్టీ స్టారర్ సినిమాల్లో నటించడం వల్ల గుర్తింపు రాదని విజయ్ సేతుపతి అభిప్రాయపడ్డారు. హీరోగానే కాకుండా విలన్‌గానూ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నారు విజయ్ సేతుపతి. తన తాజా చిత్రం ప్రమోషన్స్‌లో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో మల్టీస్టారర్ చిత్రాల గురించి మాట్లాడారు. స్టార్ హీరోల సినిమాల్లో నటించకూడదని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. కోలీవుడ్‌లో స్టార్ హీరోల సినిమాలో నటించాలనుకుంటున్నారా అనే ప్రశ్నకు విజయ్ ఆసక్తికర సమాధానమిచ్చారు. "నేను అలాంటి మల్టీ స్టారర్‌లు చేసి విసిగిపోయాను. వాటి వల్ల నాకు కొన్ని చేదు అనుభవాలు ఎదురయ్యాయి. మరో అగ్ర హీరోతో కలిసి స్క్రీన్ పంచుకోవాల్సినప్పుడు మన పాత్ర ఎలాంటిదనే విషయం ముందే చెబుతారు. దానిలో మనం ఎంత బాగా నటించినా పేరు మాత్రం రాదు. ఆ స్టార్ హీరోతో సమానంగా శ్రమించినా ఎవరూ గుర్తించరు" అని చెప్పారు.

# ఇప్పుడే ఎక్కువ రిస్క్ చేస్తున్నా


నటనతో పాటు తన గాత్రంతో కూడా ప్రేక్షకులను కట్టిపడేస్తోంది అందాల తార శ్రుతి హాసన్. ఆకట్టుకునే అందం, అద్భుతమైన నటన, అలరించే గాత్రం ఈమె సొంతం. నటనతో పాటు తన గాత్రంతో కూడా ప్రేక్షకులను కట్టిపడేస్తోంది అందాల తార శ్రుతి హాసన్. ఆకట్టుకునే అందం, అద్భుతమైన నటన, అలరించే గాత్రం ఈమె సొంతం. ఇటీవల అగ్రనటుడు, తన తండ్రి కమల్‌హాసన్ చిత్రం 'భారతీయుడు 2' ఆడియో విడుదల వేడుకలో తన పాటతో అందర్నీ ఆకట్టుకున్న శ్రుతి తన మ్యూజికల్ కెరీర్ గురించి తాజాగా ఓ ఇంటర్వ్యూలో ముచ్చటించింది. 'ఒకవైపు సంగీతం, మరోవైపు నటనతో చాలా ఆనందంగా గడుపుతున్న రోజులివి. ఈ రెండింటితో కొనసాగుతున్న ఈ దశ నాకెంతో ప్రత్యేకమైనది. గడిచిన రోజుల కంటే ఇప్పుడే ఎక్కువ రిస్క్ పనులు చేస్తున్నానని చెప్పాలి. నా కెరీర్ సంగీతంతోనే మొదలైంది. ఆ తర్వాతే సినిమాలు, నటన నా జీవితంలోకొచ్చాయి. నేను ఇష్టపడేవి రెండూ నా జీవితంలో భాగమైనందుకు అదృష్టంగా భావిస్తున్నా' అని అంది. తన తండ్రి ముందు, 'భారతీయుడు 2' ఆడియో వేడుకలో ఆమె చేసిన సంగీత ప్రదర్శన పట్ల ఆనందాన్ని పంచుకుంటూ.. 'అదొక అందమైన అనుభవం. మా నాన్నని సంగీతంతో సత్కరించేందుకు ఆ వేడుకకి నన్ను ఆహ్వానించినందుకు గర్వంగా ఉంది. నా పాటల్ని ఎప్పుడూ మా నాన్నతో పంచుకుంటూ ఉంటా' అంటూ ముచ్చటించిందీమె.



# ఈటీవీ విన్‌లో టొవినో 'కల్కి'




'ఈ నంచెన్ కోటలో ఎవరి కన్నీళ్లు తుడవటానికి నేను రాలేదు. కానీ కన్నీళ్లు పెట్టించే వారి తలలు మాత్రం పగిలిపోవాలి' అంటున్నారు మలయాళ కథానాయకుడు టొవినో థామస్. ఇదంతా 'కల్కి' చిత్రం కోసమే. టొవినో టైటిల్ పాత్రలో పోలీసు అధికారిగా నటించారు. సంయుక్తా మేనన్ కథానాయిక. ప్రవీణ్ ప్రభారమ్ దర్శకుడు. సువిన్ కె.వర్కీ, ప్రశోభ్ కృష్ణ నిర్మించారు. మలయాళంలో విడుదలై మంచి ప్రశంసల్ని అందుకున్న ఈ చిత్రం ఇప్పుడు ప్రముఖ ఓటీటీ వేదిక ఈటీవీ విన్ ద్వారా తెలుగు ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఓ సీనియర్ పోలీసు ఇన్‌స్పెక్టర్ ఆత్మహత్య తర్వాత..నంచెన్‌కోటలో ధైర్యవంతుడైన ఒక పోలీసు అధికారి బాధ్యతలు స్వీకరిస్తాడు. శాంతిభద్రతలకు, ప్రజల క్షేమానికి విఘాతం కలిగించే క్రూరమైన రాజకీయ నాయకులను ఎలా ఎదుర్కొన్నాడనే కథనంతో ఈ చిత్రం రూపొందింది. మరి 'కల్కి' యాక్షన్ ఎలా ఉందో తెలియాలంటే ఈటీవీ విన్ అందుబాటులో ఉన్న ఈ చిత్రాన్ని చూడండి.




# 34 ఏళ్ల తర్వాత చిరంజీవిని కలిసిన ఆ ముగ్గురు.. నెటిజన్ల కామెంటిదే

చిరంజీవి హీరోగా కె.రాఘవేంద్రరావు తెరకెక్కించిన చిత్రం 'జగదేక వీరుడు.. అతిలోక సుందరి'. ఈ సినిమా వచ్చి 34 ఏళ్లు అవుతున్నా ఇప్పటికీ సోషల్ మీడియాలో దీని డైలాగ్స్, పాటలు వినిపిస్తూనే ఉన్నాయి. ఈ సినిమాలో చిరుతో కలిసి షాలిని, షామిలి, రిషి చైల్డ్ ఆర్టిస్టులుగా అల్లరి చేశారు. వాళ్లు తాజాగా మెగాస్టార్‌ని కలిశారు. ఆ ఫొటోను షామిలి ఇన్‌స్టాలో పంచుకొని ఆనందం వ్యక్తంచేశారు. 'జగదేక వీరుడు అతిలోక సుందరి' సెట్‌లో చిరంజీవితో కలిసి దిగిన ఫొటోతో పాటు తాజాగా దిగిన దాన్ని కలిపి షేర్ చేశారు. అది చూసిన అభిమానులు 'శ్రీదేవి ఉంటే ఇంకా బాగుండేది' అని కామెంట్స్ చేస్తున్నారు. ఇక ఈ ముగ్గురిలో షామిలి, షాలిని చైల్డ్ ఆర్టిస్టులుగా ఎన్నో చిత్రాల్లో నటించి మెప్పించారు. షాలిని హీరోయిన్‌గా నటించిన 'సఖి' బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలిచింది. అలాగే షామిలి 'ఓయ్' చిత్రంలో కథానాయికగా చేసి అలరించారు. రిషి కూడా తెలుగు, తమిళ సినిమాల్లో నటిస్తున్నారు. తెలుగులో 'ఏ ఫిల్మ్ బై అరవింద్', 'భాగ్యలక్ష్మి బంపర్ డ్రా'లో కనిపించారు. చిరంజీవి విషయానికొస్తే.. ప్రస్తుతం ఆయన 'విశ్వంభర'తో బిజీగా ఉన్నారు. వశిష్ఠ దర్శకత్వంలో సోషియో ఫాంటసీ ఫిల్మ్‌గా తెరకెక్కుతుంది. త్రిష, ఆషికా రంగనాథ్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. శరవేగంగా షూటింగ్ జరుగుతున్న ఈ సినిమా వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా జనవరి 10న ఇది ప్రేక్షకుల ముందుకు రానుంది.

# రివ్యూ: మనమే..

మనమ్మే నటీనటులు: శర్వానంద్, కృతిశెట్టి, విక్రమ్ ఆదిత్య, సీరత్‌కపూర్, ఆయేషా ఖాన్, వెన్నెల కిషోర్, రాహుల్ రవీంద్రన్, రాహుల్ రామకృష్ణ, శివ కందుకూరి, సుదర్శన్ తదితరుల్మ్మ సంగీతం: హేషమ్ అబ్దుల్ వాహబ్మ్మ సినిమాటోగ్రఫీ: జ్ఞాన శేఖర్ వి.ఎస్. విష్ణు శర్మ్మ ఎడిటింగ్: ప్రవీణ్ పూడ్మ్మ నిర్మాత: టి.జి. విశ్వప్రసాద్మ్మ రచన, దర్శకత్వం: శ్రీరామ్ ఆదిత్మ్మ విడుదల: 07-06-2024 ఎన్నికల సందడి ముగిసింది. దీంతో ఇప్పుడు అందరి దృష్టి సినిమాలపై పడింది. ఈ వారం బాక్సాఫీస్ బరిలో నిలిచిన చిత్రాల్లో 'మనమే' ఒకటి. 'ఒకే ఒక జీవితం' విజయం తర్వాత శర్వానంద్ నుంచి వస్తున్న సినిమా ఇది. శ్రీరామ్ ఆదిత్య తెరకెక్కించారు. విడుదలకు ముందే పాటలు, ప్రచార చిత్రాలు మంచి ఆదరణ దక్కించుకోవడంతో సినీప్రియుల చూపు దీనిపై పడింది. మరి ఈ 'మనమే' కథేంటి?ఇది శర్వాకు మరో విజయాన్ని అందించిందా?

**కథేంటంటే:** లండన్‌లో మాస్టర్స్ పూర్తి చేసి ఖాళీగా ఉంటూ జీవితాన్ని జల్సాగా గడిపేస్తుంటాడు విక్రమ్ (శర్వానంద్). అనాథైన తన మిత్రుడు అనురాగ్ (త్రిగుణ్)ను చిన్నప్పటి నుంచి అన్నీ తానై చూసుకుంటాడు. ఆఖరికి అతని ప్రేమ పెళ్లిని దగ్గరుండి జరిపిస్తాడు. అనురాగ్ ఒక పని విషయమై ఫ్యామిలీతో కలిసి భారత్‌కు వస్తాడు. కానీ, ఓ ప్రమాదంలో భార్యభర్తలిద్దరూ కన్నుమూస్తారు. దీంతో అనాథగా మిగిలిన వాళ్ల కొడుకు ఖుషి (విక్రమ్ ఆదిత్య) సంరక్షణ బాధ్యత శాంతి స్నేహితురాలు సుభద్ర (కృతి శెట్టి)తో కలిసి విక్రమ్ తీసుకోవాల్సి వస్తుంది. అలా వాళ్లిద్దరూ పెళ్లి కాకున్నా ఖుషి కోసం తల్లిదండ్రుల బాధ్యతలు భుజానికెత్తుకుంటారు. మరి ఆ బాబును పెంచే విషయంలో విక్రమ్, సుభద్రలకు ఎలాంటి అనుభవాలు ఎదురయ్యాయి? ఇద్దరి మధ్య ఎన్ని గొడవలు జరిగాయి? పెళ్లికి ముందే వేరే కుర్రాడితో కలిసి ఓ చిన్నారి సంరక్షణ బాధ్యతలు తీసుకున్నందుకు సుభద్రకు కాబోయే భర్త కార్తీక్ (శివ కందుకూరి) ఎలా స్పందించాడు? ఖుషిని పెంచే క్రమంలో విక్రమ్ తనని తాను ఎలా మార్చుకున్నాడు? సుభద్రపై కలిగిన ప్రేమను ఆమెకు తెలియజేశాడా? లేదా? ఆఖరికి తన ప్రేమ పెళ్లి పీటలెక్కిందా? ఈ కథలో జోసెఫ్ (రాహుల్ రవీంద్రన్) పాత్రేంటి? అన్నది సినిమా చూసి తెలుసుకోవాలి.

**ఎలా సాగిందంటే:** ఒకరితో ఒకరికి ఏ సంబంధం లేని ఓ పెళ్లి కాని జంట అనుకోని పరిస్థితుల్లో ఒక బాబుకు సంరక్షకులుగా ఉండాల్సి వస్తే.. ఆ ప్రయాణం వాళ్లిద్దరి జీవితాల్లో ఎలాంటి మార్పులు తీసుకొచ్చిందన్నదే క్లుప్తంగా ఈ చిత్ర కథాంశం. దీన్ని వినోదంతో పాటు బలమైన భావోద్వేగాల్ని మేళవించి దర్శకుడు శ్రీరామ్ ఆసక్తికరంగా తీర్చిదిద్దుకోవడమే కాదు అంతే చక్కగా తెరపై ఆవిష్కరించాడు. ప్రథమార్ధమంతా ఓ ఫన్ రైడ్‌లా సరదా సరదాగా సాగిపోతే.. ద్వితీయార్ధం భావోద్వేగాలతో మదిని బరువెక్కిస్తుంది. ఇది శర్వాకు మాత్రమే సరిగ్గా సరిపోయే కథ. సినిమాలో విక్రమ్‌గా ఆయన పాత్రను తీర్చిదిద్దిన తీరు.. ప్లేబాయ్‌లా అతను చేసే అల్లరి అందరికీ నచ్చుతుంది. దర్శకుడు ప్రేక్షకుల్ని కథలోకి తీసుకెళ్లడానికి ఎక్కువ టైమ్ కూడా తీసుకోలేదు. టైటిల్ కార్డ్సతోనే విక్రమ్ - అనురాగ్‌ల స్నేహాన్ని పరిచయం చేసేసి.. ఆ వెంటనే ఓ విషాదంతో వాళ్ల స్నేహానికి ఫుల్‌స్టాప్ పెట్టి.. అక్కడి నుంచి అసలు కథలోకి తీసుకెళ్లిపోయాడు.




ఖుషి సంరక్షణ బాధ్యతల్ని విక్రమ్, సుభద్ర భుజానికెత్తుకున్న దగ్గర్నుంచి కథలో నవ్వుల జల్లు మొదలవుతుంది. పిల్లాడ్ని చూసుకోవడానికి విక్రమ్ పడే అవస్థలు.. ఖుషి నుంచి అతనికెదురయ్యే సవాళ్లు.. వీళ్లిద్దరి అల్లరితో సుభద్రకు వచ్చే తలనొప్పులు.. ఈ మధ్యలో వచ్చే వెన్నెల కిషోర్ ఎపిసోడ్ అన్నీ భలే నవ్విస్తాయి. ఆరంభంలోనే సుభద్రకు పెళ్లి కుదిరినట్లు చెప్పడం వల్ల ఆమెతో విక్రమ్ ఎలా ప్రేమలో పడతాడు.. వాళ్లిద్దరూ ఎలా ఒక్కటవుతారన్న ఆసక్తి ప్రేక్షకుల్ని వెంటాడుతుంటుంది. సరిగ్గా ఈ పాయింట్‌తోనే ఇంటర్వెల్‌ను ఆసక్తికరంగా ముగించాడు దర్శకుడు శ్రీరామ్. విక్రమ్ ఓవైపు సుభద్రకు దగ్గరయ్యేందుకు ప్రయత్నించడం.. మరోవైపు ఆమె కాబోయే భర్త వాళ్లిద్దరి మధ్యకు రావడం.. ఈ క్రమంలో ముగ్గురు మధ్య జరిగే ఆసక్తికరమైన డ్రామా కాసేపు కాలక్షేపాన్నిస్తుంది. కాకపోతే ఫస్టాఫ్‌లో కనిపించినంత వినోదం ద్వితీయార్ధంలో అంతగా కనిపించదు. ఇక ఈ మధ్యలో వచ్చే బెలూన్ ఫెస్టివల్ ఎపిసోడ్ కాస్త బోరింగ్. ఓవైపు ఖుషి.. మరోవైపు సుభద్ర తన జీవితంలో నుంచి వెళ్లిపోయాక విక్రమ్ పడే మానసిక సంఘర్షణ మదిని బరువెక్కిస్తుంది. ప్రీక్లైమాక్స్‌లో పేరెంట్స్ ఎమోషన్స్ నేపథ్యంలో వచ్చే ఎపిసోడ్ అందర్నీ ఆలోచింపజేస్తుంది. ఎలాంటి యాక్షన్ హంగామా లేకుండా దర్శకుడు ఈ కథను ఆహ్లాదకరంగా ముగించిన తీరు కూడా మెప్పిస్తుంది.

**నేనొక్కదాన్నే కారణం కాదు: కృతిశెట్టి**

**ఎవరెలా చేశారంటే:** విక్రమ్ పాత్రలో శర్వానంద్ చాలా అందంగా... ఎనర్జిటిక్‌గా కనిపించాడు. తనదైన హుషారైన నటనతో ప్రేక్షకుల్ని నవ్వించడమే కాదు.. భావోద్వేగభరితమైన నటనతో మదిని బరువెక్కించాడు. కథలో కీలకమైన ఖుషి పాత్రలో విక్రమ్ ఆదిత్య నటన ముద్దొచ్చేలా ఉంటుంది. ఆ పిల్లాడితో శర్వా చేసే అల్లరి సినిమాకి ఆకర్షణ. సుభద్రగా కృతి తెరపై అందంగా కనిపించడమే కాదు పరిణతితో కూడిన నటనతో కట్టిపడేసింది. 'ఉప్పెన' తర్వాత ఆమెకు పడిన మంచి నటనా ప్రాధాన్యమున్న పాత్ర ఇదే. ప్రతినాయకుడిగా రాహుల్ రవీంద్రన్ పాత్ర తెరపై అంత బలంగా కనిపించదు. సీరత్ కపూర్, ఆయేషా అతిథి పాత్రల్లో తళుక్కున మెరిశారు. వెన్నెల కిషోర్ కనిపించే రెండు మూడు సీన్లు బాగా వర్కవుటయ్యాయి. రాహుల్ రామకృష్ణ పాత్రను మాత్రం పెద్దగా వాడుకోలేకపోయారు. త్రిగుణ్, శివ కందుకూరి, సచిన్ ఖేడ్కర్ తదితరుల పాత్రలు పరిధి మేరకు ఉంటాయి. దర్శకుడు శ్రీరామ్ రాసుకున్న కథ.. దాన్ని తెరపైకి తీసుకొచ్చిన తీరు బాగున్నాయి. ద్వితీయార్ధంలో వినోదాన్ని.. భావోద్వేగాల్ని సమంగా బ్యాలెన్స్ చేయడంలో కాస్త తడబడ్డాడనిపిస్తుంది. ఈ చిత్రానికి హిషమ్ సంగీతం మరో ఆకర్షణ. ఇందులో 16 పాటలున్నా అవన్నీ కథలో సహజంగా భాగమైపోయి ఉంటాయి. పాటలు ఎక్కువైన ఫీలింగ్ ఎక్కడా అనిపించదు. విజువల్స్ చాలా రిచ్‌గా ఉన్నాయి. నిర్మాణ విలువలు ఉన్నతంగా ఉంటాయి.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL 16448. e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com